TGTEL/25/A0827

# ప్రజా దివాన్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 144 | సోమవారం 18-05-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

## సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 38కి పెంచుతూ ఆర్డినెన్స్ జారీ

దిల్లీ: సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 38కి పెంచుతూ రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆర్డినెన్స్ జారీ చేశారు. దీంతో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య ప్రస్తుతం ఉన్న 34 నుంచి 38కి (ప్రధాన న్యాయమూర్తితో కలిపి) పెరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఇటీవల భేటీ అయిన కేంద్ర మంత్రివర్గం న్యాయమూర్తుల సంఖ్య పెంపు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ఇందుకు అనుగుణంగా బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. పేజి 2లో ▶



## సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 38కి పెంచుతూ ఆర్డినెన్స్ జారీ

దిల్లీ: సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 38కి పెంచుతూ రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆర్డినెన్స్ జారీ చేశారు. దీంతో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య ప్రస్తుతం ఉన్న 34 నుంచి 38కి పెరిగింది. పేజి 2లో ▶



## జూన్ 12 నుంచి వితంతువులకు కొత్త పింఛన్లు: మంత్రి అచ్చెన్నాయుడు



ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుఅన్నారు. శ్రీకాకుళం జిల్లా నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా జూన్ 12 నుంచి వితంతువులకు కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పేజి 2లో ▶

# రైతు సంక్షేమంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

## రుణమాఫీ, సాగునీటి విడుదల, ధాన్యం కొనుగోళ్లపై కీలక ఆదేశాలు

- రైతు రుణమాఫీ అమలుపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- సాగునీటి విడుదలపై అధికారులకు కీలక ఆదేశాలు
- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు
- తేమ శాతం పేరుతో రైతులను వేధించొద్దని స్పష్టం
- గన్నీ బ్యాగులు, లారీలను ముందుగానే సిద్ధం చేయాలని సూచన
- రైతుల ఫిర్యాదుల పరిష్కారానికి జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందాలు
- వ్యవసాయ శాఖ, సాగునీటి శాఖ అధికారులతో సీఎం సమావేశం
- రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు



తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో వ్యవసాయ శాఖ, సాగునీటి శాఖ, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ అమలు పురోగతి, సాగునీటి విడుదల పరిస్థితి, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై విస్తృతంగా చర్చించారు. రుణమాఫీకి అర్హులైన ప్రతి రైతుకు పారదర్శకంగా లబ్ధి చేకూరేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ఎక్కడైనా సాంకేతిక సమస్యలు లేదా బ్యాంకింగ్ ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.


### ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వద్దు

రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు గంటల తరబడి వేచి ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని చెప్పారు. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బంది పెట్టరాదని, అవసరమైన గన్నీ బ్యాగులు, లారీలను ముందుగానే అందుబాటులో ఉంచాలని సూచించారు.

2లో..

## రెండు రోజులు WFH, కార్ పూలింగ్..

### ఇంధన పొదుపునకు ఢిల్లీ చర్యలు



మిగతాది 2లో

పశ్చిమాసియాలో సంక్షోభం నెలకొన్న వేళ ఇంధన వాడకాన్ని తగ్గించాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇటీవల పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

## కరీంనగర్ సింహగర్జన సభ@25..

కేటీఆర్ ప్రత్యేక పోస్ట్



2లో

## కాంగ్రెస్ ఆఫీసులో దొంగతనం చేసి.. 'లవ్‌యూ' అని నోట్ రాసి..!



మిగతాది 2లో

## ధాన్యం కొనుగోళ్లకు ప్రతి పైసా కేంద్రానిదే: కిషన్‌రెడ్డి



మిగతాది 2లో

## హైకోర్టు ఆదేశాలతో పాస్‌పోర్ట్ అప్పగించిన మాజీమంత్రి విడదల రజని




మిగతాది 2లో

# మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు

### కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామిని కుటుంబంతో కలిసి దర్శించిన మంత్రి

- మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హోంమంత్రి అనిత హెచ్చరిక
- కూటమి ప్రభుత్వంలో మహిళల భద్రత మరింత పెరిగిందని వ్యాఖ్య
- ఫోరెన్సిక్ వ్యవస్థ బలోపేతంతో వేగంగా ఆధారాల సేకరణ
- నిందితులకు కఠిన శిక్షలు పడుతున్నాయని మంత్రి వెల్లడి



కాణిపాకం: మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామిని కుటుంబ సభ్యులతో ఆదివారం దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 'వైకాపా ప్రభుత్వంతో పోలిస్తే కూటమి ప్రభుత్వంలో మహిళల భద్రత ఎంతో పెరిగింది. ఫోరెన్సిక్ వ్యవస్థను బలోపేతం చేయడంతో సంఘటన జరిగిన కొద్ది గంటల్లోనే అక్కడికి చేరుకుని తగిన ఆధారాలను సేకరిస్తున్నారు. ఫలితంగా నిందితులకు కఠిన శిక్షలు పడుతున్నాయి. పోక్సో కేసుల్లో నిందితులకు మూడు నెలల్లోనే శిక్ష పడుతోంది. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నాం. వైకాపా నాయకులు ఆరోపిస్తున్నట్లు ఎవరిపై కక్షపూరిత చర్యలకు పాల్పడటం లేదు. కూటమి ప్రభుత్వ హయాంలో కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది.

## కేంద్రమంత్రి బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయండి: కేటీఆర్

- కేంద్రమంత్రి బండి సంజయ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని కేటీఆర్ డిమాండ్
- హైదరాబాద్ ఎల్బీనగర్‌లో 'నా బూత్- నా భవిష్యత్తు' కార్యక్రమంలో వ్యాఖ్యలు
- బాలికకు అన్యాయం జరిగితే ప్రభుత్వం స్పందించలేదని ఆరోపణ
- కాంగ్రెస్, భాజపా కలిసి అన్యాయం చేయాలని చూశాయని విమర్శ
- బాలికకు న్యాయం కోసం పోరాడింది బీఆర్ఎస్ పార్టీయేనని వ్యాఖ్య
- బీఆర్ఎస్, అనుబంధ సంఘాల పోరాటంతోనే న్యాయం దిశగా చర్యలని పేర్కొన్న కేటీఆర్
- 'బేటీ పడావో.. బేటీ బచావో' నినాదాలతో మాత్రమే సరిపోదని విమర్శ



మిగతాది 2లో

TGTEL/25/A0827
ప్రజా దివాన్
తెలుగు దినపత్రిక
సోమవారం 18-05-2026

# సంపాదకీయం

## మన పొదుపు DNA పోతోంది!

పశ్చిమాసియాలో యుద్ధం జరగడమేమిటి? మనకు తిప్పలు రావడమేమిటి? అని ప్రశ్నించుకుంటే ఈ పరిస్థితికి మన రాజకీయ పార్టీలే ప్రధాన కారణం అన్న సమాధానం లభిస్తోంది. ఒకప్పుడు దేశంలో కరువు కాటకాలు ఏర్పడినా ప్రజలు ఆకలి చావులకు గురికాకుండా పని కల్పించడం ద్వారా ప్రభుత్వాలు ఆదుకునేవి. ఇప్పటిలా ఉచిత పథకాల ద్వారా ప్రజలను సోమరిపోతులను చేయలేదు.

ఒకవైపు సంక్షేమ పథకాలు, మరోవైపు వినిమయతత్వం పెంచడం వల్ల మానవ వనరులు నిర్వీర్యమయ్యాయి. దీంతో పనులు దొరకని పరిస్థితి నుంచి పనిచేసే వాళు దొరకని పరిస్థితికి చేరుకున్నాం.సూపర్ బజార్లకు వెళ్లిన వాళ్లు అవసరానికి మించి కొనేలా ప్యాకేజింగ్ చేస్తున్నారు. ఆహారాన్ని కూడా దుబారా చేస్తున్నాం. స్విగ్గీ, జొమాటో వంటి డోర్ డెలివరీ వ్యవస్థలు వచ్చిన తర్వాత అవసరానికి మించి ఆర్డర్లు పెడుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఆర్డర్లు ఇంటికి చేరేసరికి మనసు మార్చుకొని వచ్చిన వాటిని పక్కన పడేస్తున్నారు.గతంలో ముఖ్యమంత్రులు సాధారణ ప్రజలవలె ప్రయాణికుల విమానాల్లో వెళ్లేవారు. ఇప్పుడు ప్రత్యేక విమానాలను వాడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మంత్రులు, అధికారులు వారాంతం వచ్చిందంటే చాలు హైదరాబాద్‌లో వాలిపోతున్నారు. ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి కోసం అమరావతి, హైదరాబాద్, బెంగళూరులో ప్రత్యేకంగా భద్రతా సిబ్బంది ఉంటున్నారు. ఇలా చెప్పుకొంటూ పోతే ప్రభుత్వాలలో దుబారాకు అంతే ఉండదు.తెలంగాణలో ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని లారీల్లోకి ఎక్కించడానికి హమాలీలు లభించడం లేదు. గతంలో ఉత్తరాది రాష్ట్రాల నుంచి హమాలీ పనులు చేసే వాళ్లు వచ్చేవారు. వాస్తవ పరిస్థితి ఇది కాగా, కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం గురించి గొప్పగా చెబుతోంది. ఉపాధి లభించనప్పుడే కదా ఉపాధికి హామీ ఉండాలి? పని ఉన్నా చేయడానికి మనుషులే దొరకనప్పుడు ఉపాధికి హామీ ఏమిటి?ఒకప్పుడు ప్రపంచ దేశాల పరిణామాలతో సంబంధం లేకుండా తలెత్తుకొని జీవించిన దేశం మనది. ఒకవైపు అభివృద్ధి చెందామని చెబుతూనే మరో వైపు అంతులేని సంక్షేమ పథకాలు దేనికి? ఈ రెండింటిలో ఏది నిజం? ఏది అవసరం?'గడ్డు పరిస్థితులు ఎదురుకాబోతున్నాయి. ప్రజలంతా పొదుపు పాటించాలి. చమురు వాడకం తగ్గించాలి. బంగారం కొనుగోళ్లు నిలిపివేయాలి' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రకటనతో గల్లీ నుంచి ఢిల్లీ వరకు నేతలంతా ఇప్పుడు పొదుపు మంత్రం జపిస్తున్నారు. ప్రధాని నుంచి ముఖ్యమంత్రుల వరకు తమ వాహన శ్రేణుల సంఖ్యను తగ్గించుకున్నారు. పొదుపు వైపు ప్రజలను మళ్లించడానికి ఇటువంటి చర్యలు ఉపయోగపడవచ్చునుగానీ దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించగలవా? దేశ స్వావలంబన ఎండమావిగానే మిగిలిపోతుందా? అనే ప్రశ్నలకు మాత్రం సమాధానం లభించదు. భారతీయుల డీఎన్ఏలో పొదుపు అంతర్భాగంగా ఉండేది. పొదుపు చేసుకోవడంతోపాటు కష్టపడి పనిచేయడం భారతీయుల లక్షణం. ఈ రెండు లక్షణాలే మన బలం కూడా! ప్రపంచీకరణ పుణ్యమా అని ఇప్పుడు వీటికి మనం దూరమయ్యాం. కేంద్ర, రాష్ట్రాల పాలకులు పోటీ పడి మరీ ప్రజలను వినిమయతత్వంలోకి నెట్టారు. దీంతో అప్పుచేసి పప్పు కూడు తినడానికి ప్రజలు అలవాటుపడ్డారు. తోటి వాడు తొడ కోసుకుంటే తాను మెడ కోసుకునేలా చేశారు. ఫలితంగా ఇప్పుడు మళ్లీ పొదుపు చేయండి మహాప్రభో అని ప్రజలకు చెప్పాల్సిన పరిస్థితి. పశ్చిమాసియాలో యుద్ధం జరగడమేమిటి? మనకు తిప్పలు రావడమేమిటి? అని ప్రశ్నించుకుంటే ఈ పరిస్థితికి మన రాజకీయ పార్టీలే ప్రధాన కారణం అన్న సమాధానం లభిస్తోంది. ఒకప్పుడు దేశంలో కరువు కాటకాలు ఏర్పడినా ప్రజలు ఆకలి చావులకు గురికాకుండా పని కల్పించడం ద్వారా ప్రభుత్వాలు ఆదుకునేవి. ఇప్పటిలా ఉచిత పథకాల ద్వారా ప్రజలను సోమరిపోతులను చేయలేదు. అప్పు చేయడాన్ని అవమానంగా భావించిన ప్రజలకు... అప్పు చేయడం నిత్యావసరంగా మార్చిన ఘనత రాజకీయ పార్టీలది కాదా? కన్స్యూమరిజంను ఫ్యాషన్‌గా మార్చింది ఎవరు?సంక్షేమ పథకాల పేరిట ప్రభుత్వాలు, మితిమీరిన వినిమయతత్వంతో ప్రజలు అప్పులపాలు అవడానికి పాలకులు కారణం కాదా? కూలీనాలీ చేసుకునే వారి చేతిలో కూడా రెండేసి సెల్‌ఫోన్లు అవసరమా? ఆ పరిస్థితి ఎందుకొచ్చింది? జీవన ప్రమాణాలు పెరగడమంటే అప్పు చేసి పప్పు కూడు తినడమా? నిజంగా ప్రజల జీవన ప్రమాణాలు పెరిగి ఉంటే సంక్షేమ పథకాల అవసరమేమిటి? ఉత్పాదక వ్యయం నుంచి అనుత్పాదక వ్యయంవైపు దేశంతో పాటు ప్రజలూ మళ్లడం వికాసం అవుతుందా? నిజంగా దేశం అభివృద్ధి చెంది ఉంటే మన రూపాయి విలువ నానాటికీ ఎందుకు పతనమవుతోంది? ఎగుమతులు పెంచుకోకుండా విచ్చలవిడిగా దిగుమతులను ప్రోత్సహించడం ఏమిటి? ప్రభుత్వాలతో పాటు ప్రజలు కూడా రేపటి గురించి ఆలోచించకుండా అప్పులు చేయడం ఏమిటి? నిజమైన ధనవంతుడు ఎవరు అంటే అప్పులేని వాడని ఒకప్పుడు చెప్పుకొనేవారు. ఇప్పుడు ఎంత ఎక్కువ అప్పు చేస్తే అంత గొప్ప అన్న భావనను వ్యాపింపజేశారు. ప్రభుత్వాలు కూడా లక్షల కోట్ల అప్పులు చేస్తూ సంక్షేమ పథకాలు అమలు చేయడం ఏమిటో తెలియదు. ప్రభుత్వాలతోపాటు ప్రజలు కూడా విలాసాలకు అలవాటుపడేలా చేసింది ఎవరు? సంపాదనలో, సామర్థ్యంలో పోటీ ఉండాలి కానీ అప్పులు చేయడంలో పోటీ ఏమిటి? బడా పారిశ్రామికవేత్తలు అప్పులు చేస్తూ ఎగవేస్తుండగా సామాన్య ప్రజలు మాత్రం అప్పుల నుంచి బయటపడేందుకు అప్పు మీద అప్పు చేసుకుంటూ పోతున్నారు. మన దేశానికి మానవ వనరులే అతి పెద్ద ఆస్తి అని గర్వంగా చెప్పుకొనేవాళ్లం. ఇప్పుడు ఒకవైపు సంక్షేమ పథకాలు, మరోవైపు వినిమయతత్వం పెంచడం వల్ల మానవ వనరులు నిర్వీర్యమయ్యాయి. దీంతో పనులు దొరకని పరిస్థితి నుంచి పనిచేసే వాళ్లు దొరకని పరిస్థితికి చేరుకున్నాం. మన దేశానికి అసలైన ప్రమాదం పనులు చేయడానికి మనుషులు దొరకని పరిస్థితుల వల్ల ఏర్పడనుంది.

**పొదుపు... అదుపు**

ప్రధానమంత్రి చెబుతున్న పొదుపు విషయానికి వద్దాం! బంగారం కొనుగోళ్లు ఒకప్పుడు తక్కువగా ఉండేవి. మహిళలు పొదుపు చేయడం ద్వారా దాచుకున్న డబ్బుతో బంగారం కొనుక్కొనేవారు. కాసు బంగారం కొనాలన్నా ఒకటికి నాలుగుసార్లు ఆలోచించేవారు. ఇప్పుడు బంగారం కొనడానికి కూడా అప్పులు దొరుకుతున్నాయి. ఏమీ తోచకపోయినా నగల దుకాణానికి వెళుతున్నారు. బంగారం విషయంలోనే కాదు-- ఇంట్లో నిత్యావసరాల వినియోగంలోనూ దుబారా అధికం అయింది. సూపర్ బజార్లకు వెళ్లినవాళ్లు అవసరానికి మించి కొనేలా ప్యాకేజింగ్ చేస్తున్నారు. ఆహారాన్ని కూడా దుబారా చేస్తున్నాం. స్విగ్గీ, జొమాటో వంటి డోర్ డెలివరీ వ్యవస్థలు వచ్చిన తర్వాత అవసరానికి మించి ఆర్డర్లు పెడుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఆర్డర్లు ఇంటికి చేరేసరికి మనసు మార్చుకొని వచ్చిన వాటిని పక్కన పడేస్తున్నారు. చమురు వాడకం విషయమే తీసుకుందాం! ఒకప్పుడు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రుల కాన్వాయ్‌లలో ఇన్ని వాహనాలు ఉండేవి కావు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి సైతం మూడు వాహనాలే వినియోగించేవారు. వారి భద్రతను నలుగురైదుగురు సిబ్బంది మాత్రమే చూసేవారు. ఇప్పుడు పదుల సంఖ్యలో వాహనాలను కాన్వాయ్‌లో చేర్చారు. ముఖ్యమంత్రుల బహిరంగ సభలు, సమావేశాలకు వందలమంది పోలీసులను నియమిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్ల ప్రభావం అధికంగా ఉన్నప్పుడు మంత్రులు, ముఖ్యమంత్రులకు అదనపు భద్రత అవసరమయ్యేది. ఇప్పుడు నక్సలైట్లు దాదాపుగా అంతరించిపోయారు కదా? అయినా భద్రతను కుదించడం లేదు. ఇప్పుడు ప్రధాని మోదీ పిలుపుతో దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రులు తాము వినియోగించే వాహనాల సంఖ్యను తగ్గించుకుంటున్నారు. ఇలాంటి సందర్భాలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కాస్త అతి ప్రదర్శిస్తారు. ప్రధాని మోదీపై ప్రస్తుతం ఉన్న మోజు వల్ల కాబోలు ఆయన ఏకంగా మంత్రివర్గ సమావేశంలోనే పొదుపు చర్యలపై చర్చలు జరిపారు. అతిగా స్పందిస్తే విమర్శలపాలు అవుతామన్న వాస్తవాన్ని ఆయన విస్మరించారు. ప్రభుత్వాలలో దుబారా సర్వసాధారణం అయింది.

## కాంగ్రెస్ ఆఫీసులో దొంగతనం చేసి.. 'లవ్‌యూ' అని నోట్ రాసి..!

మొదటిపేజీ తరువాయి

ఛత్తీస్‌గఢ్ లోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. అక్కడ ఏర్పాటు చేసిన డజన్ల కొద్ది స్టీల్ ట్యాప్‌లు చోరీకి గురయ్యాయి. అయితే, దొంగతనానికి పాల్పడిన వారు నోట్ రాసిమరీ వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. సుర్గుజా జిల్లాలోని అంబికాపుర్‌లో ఉన్న కాంగ్రెస్ కార్యాలయంలో ఈ ఘటన జరిగింది. దొంగలు దాదాపు 73 ట్యాప్‌లు ఎత్తుకెళ్లారని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఇదే క్రమంలో చోరీ చేసిన వారు నేలపై ఉన్న దుమ్ము మీద 'లవ్ యూ' అని రాసి వెళ్లినట్లు వెల్లడించారు. డ్రగ్స్‌కు బానిసైన వారు ఈ దొంగతనానికి పాల్పడి ఉంటారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బాలకృష్ణ పాఠక్ అనుమానం వ్యక్తం చేశారు. ఈ కార్యాలయంలో దొంగతనం జరగడం ఇది మూడోసారని తెలిపారు. దొంగలు నోట్ రాసిమరీ వెళ్లారంటే.. శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని స్పష్టమవుతోందన్నారు. ఈ సందర్భంగా పోలీసుల పనితీరును ఆయన పశ్నించారు. పార్టీ నేతల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన అంబికాపుర్ పోలీసులు ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు.

## హైకోర్టు ఆదేశాలతో పాస్‌పోర్ట్ అప్పగించిన మాజీమంత్రి విడదల రజని

మొదటిపేజీ తరువాయి

నరసరావుపేట: హైకోర్టు ఆదేశాలతో మాజీ మంత్రి, వైకాపా నేత విడదల రజని తన పాస్‌పోర్ట్‌ను పల్నాడు జిల్లా నరసరావుపేట డీఎస్పీ కార్యాలయంలో అప్పగించారు.
తెదేపా నేత పిల్లి కోటి ఫిర్యాదుతో విడదల రజనీతో పాటు మరికొందరిపై చిలకలూరిపేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో నరసరావుపేట డీఎస్పీ కార్యాలయంలో ఆమె పాస్‌పోర్ట్ అప్పగించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఉన్నత న్యాయస్థానం ఆదేశాలతో ఆదివారం డీఎస్పీ హనుమంతరావుకి తన పాస్‌పోర్ట్‌ను సరెండర్ చేశారు.

## కరీంనగర్ సింహగర్జన సభ@25..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలక సభ అయిన కరీంనగర్ సింహగర్జన సభకు 25 ఏళ్లు నిండాయి. ఈ మేరకు అప్పటి పేపర్ క్లిప్పింగ్‌లను ట్యాగ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (ఖు=) ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. 2001 మే 17న జరిగిన సింహగర్జన నుంచి ఇటీవలే పూర్తయిన రజతోత్సవ వేడుకల వరకు బీఆర్ఎస్ పార్టీ అదే జోష్‌లో ఉందని అన్నారు. కనుచూపు మేరల్లో అంతా అంధకారం, అన్నీ అపనమ్మకాలు, గత కాలపు గాయాలు.. ధనం బలం లేదు.. రాజకీయ బలగం లేదు. అయినా సింహగర్జన సభకి జనం పోటెత్తిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేసుకున్నారు. తనను కన్నభూమి తెలంగాణ.. ఎందుకిలా గోస పడుతుందన్న ఆవేదన, మాతృభూమిపై గుండెల నిండా పొంగే తెలంగాణ ప్రేమ, రాష్ట్రాన్ని సాధించాలన్న నిండైన పట్టుదల, ప్రజలు అండగా ఉంటారన్న భరోసా.. ఈ నాలుగే ఉద్యమ నాయకుడు కేసీఆర్‌ను నడిపించిన నాలుగు రథ చక్రాలని కేటీఆర్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

## ఖర్భూజా తిని ఐదుగురికి అస్వస్థత.. చికిత్స పొందుతూ 13 ఏళ్ల బాలుడి మృతి

రాయగడ పట్టణం: ఖర్భూజా తిని ఐదుగురు అస్వస్థతకు గురి కాగా, బాధితుల్లో ఓ బాలుడు



చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన ఒడిశాలోని కేంద్రపడ జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసులు, బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల మేరకు... పట్టముండేయి సమితి కుపుని గ్రామానికి చెందిన ఐదుగురు కుటుంబ సభ్యులు ఖర్భూజా పండు తిన్నారు. ఆ తరువాత వారందరూ తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో బాధితులను తొలుత కేంద్రపడ ఆసుపత్రిలో చేర్పించి, మెరుగైన చికిత్స కోసం కటక్ ఎస్సీబీ ఆసుపత్రికి తరలించారు. వీరిలో స్వాధీన్ సేనాపతి(13) అనే బాలుడు చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఖర్భూజా తిన్నాకే ఇలా జరిగిందని బాధిత కుటుంబీకుడు మలాయ సేనాపతి ఆరోపించారు. దీనికి స్పష్టమైన కారణాలు ఇంకా తెలియలేదని, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## పెద్దచింతకుంటలో భారీ చోరీ.. 30 తులాల బంగారం.. నగదు అపహరణ

ఆళ్లగడ్డ: ఆళ్లగడ్డ పురపాలిక పరిధిలోని పెద్ద చింతకుంటలో ఆదివారం అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. చింతకుంటకు చెందిన వలి ఇంటి వెనుక వైపు నుంచి ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి బీరువా పగలగొట్టి అందులో ఉన్న సుమారు 30 తులాల బంగారం, ఒక కేజీ వెండి, లక్ష రూపాయల నగదును దుండగులు ఎత్తుకెళ్లినట్లు కుటుంబీకులు తెలిపారు. ఇటీవలే వలి రెండవ కుమార్తెకు వివాహం జరిపించారు. కొద్దిరోజులకే పుట్టింటికి వచ్చిన కొత్త పెళ్లికూతురు బంగారం కూడా ఆ బీరువాలనే ఉందని, పెద్ద కుమార్తె బంగారం కూడా బీరువాలో పెట్టగా మొత్తం దుండగులు ఎత్తుకెళ్లినట్లు బాధితులు వాపోయారు. పెద్ద కుమార్తె భర్తతో కలిసి సుమారు పది సంవత్సరాల నుండి పుట్టింట్లోనే కాపురం ఉంటుంది. కుటుంబంలోని అందరి బంగారాన్ని బీరువాలో పెట్టి ఇంట్లో నిద్రపోతున్న సమయంలో దుండగులు బీరువాను పగలగొట్టి నగదు, బంగారం, వెండి చోరీ చేశారని బాధితులు వాపోయారు. పోలీసులు విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు. ఆళ్లగడ్డ పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి పరిశీలించి విచారణ చేపట్టారు.

## రైతు సంక్షేమంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

### సాగునీటి విడుదలపై ఆదేశాలు

ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు తగిన నీరు అందేలా ప్రణాళిక రూపొందించాలని సాగునీటి శాఖ అధికారులకు సీఎం సూచించారు. ప్రాజెక్టుల వద్ద నీటి నిల్వల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.

### రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి

రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు.
సమావేశంలో మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 38కి పెంచుతూ ఆర్డినెన్స్ జారీ

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం సుప్రీంకోర్టులో 92వేల కేసులు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రజలకు వేగంగా న్యాయసేవలు అందించాలన్న ఉద్దేశంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. తాజాగా.. రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేయడంతో న్యాయమూర్తుల సంఖ్య పెంపు అమల్లోకి వచ్చింది. న్యాయమూర్తుల సంఖ్య పెంపుతో తలెత్తే అదనపు ఖర్చును భారత సంఘటిత నిధి నుంచి సమకూరుస్తారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో సీజేఐతో కలిపి 32 మంది న్యాయమూర్తులు సేవలందిస్తున్నారు. రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఏడాది నవంబర్‌లోపు నలుగురు న్యాయమూర్తులు పదవీ విరమణ చేయనున్నారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 38కి పెంచుతూ ఆర్డినెన్స్ జారీ

మొదటిపేజీ తరువాయి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఇటీవల భేటీ అయిన కేంద్ర మంత్రివర్గం న్యాయమూర్తుల సంఖ్య పెంపు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ఇందుకు అనుగుణంగా బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో 92వేల కేసులు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రజలకు వేగంగా న్యాయసేవలు అందించాలన్న ఉద్దేశంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. తాజాగా.. రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేయడంతో న్యాయమూర్తుల సంఖ్య పెంపు అమల్లోకి వచ్చింది. న్యాయమూర్తుల సంఖ్య పెంపుతో తలెత్తే అదనపు ఖర్చును భారత సంఘటిత నిధి నుంచి సమకూరుస్తారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో సీజేఐతో కలిపి 32 మంది న్యాయమూర్తులు సేవలందిస్తున్నారు. రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఏడాది నవంబర్‌లోపు నలుగురు న్యాయమూర్తులు పదవీ విరమణ చేయనున్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయండి: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కేంద్రమంత్రి బండి సంజయ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఎల్బీనగర్ నియోజకవర్గంలో 'నా బూత్- నా భవిష్యత్తు' కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ బీఎల్ఏలకు ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడారు."ఒక బాలికకు అన్యాయం జరిగితే ప్రభుత్వం మిన్నకుండిపోయింది. కాంగ్రెస్, భాజపా కలిసి బాలికకు అన్యాయం చేయాలని చూశాయి. కానీ, ఆమెకు న్యాయం జరగాలని నిలబడి పోరాడింది బీఆర్ఎస్ పార్టీయే. బీఆర్ఎస్, అనుబంధ సంఘాల పోరాటం వల్లే బాలికకు కొంత న్యాయం జరిగే పరిస్థితి వచ్చింది. రెండున్నరేళ్లుగా రాష్ట్రంలో పరిస్థితులు మారిపోయాయి. ప్రధానమంత్రి మోదీ 'బేటీ పడావో.. బేటీ బచావో' అంటున్నారు. కేవలం నినాదాలకే పరిమితమైతే న్యాయం జరగదు. కేంద్రమంత్రి కుమారుడిపై లుక్‌ఔట్ నోటీసు ఇచ్చే పరిస్థితి వచ్చింది. బండి సంజయ్‌ను మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయకపోతే విచారణ సరిగా జరగదు. తప్పు చేసిన వ్యక్తిని 9 రోజులు దాచిపెట్టింది, బాధితురాలి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేసింది కేంద్రమంత్రే. ఇలాంటి వ్యక్తులు పదవుల్లో కొనసాగడం తెలంగాణకే కాదు.. భారత దేశానికే అవమానకరం" అని కేటీఆర్ అన్నారు.

## ధాన్యం కొనుగోళ్లకు ప్రతి పైసా కేంద్రానిదే: కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ధాన్యం కొనుగోళ్లకు ప్రతి పైసా కేంద్రమే ఇస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కేంద్రం డబ్బులిస్తున్నా.. రైతుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం ఎందుకు కొనడం లేదని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. "ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చడం లేదు. సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదు. ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు ధర్నాలు చేస్తున్నారు. ప్రభుత్వమే వారికి సమాధానం చెప్పాలి. మంత్రులు జిల్లాలకు వెళ్లి, ధాన్యం కొనుగోళ్లను పర్యవేక్షించాలి" అని కిషన్‌రెడ్డి మీడియా సమావేశంలో అన్నారు.

## రెండు రోజులు WFH, కార్ పూలింగ్..

మొదటిపేజీ తరువాయి

పశ్చిమాసియాలో సంక్షోభం నెలకొన్న వేళ ఇంధన వాడకాన్ని తగ్గించాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇటీవల పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇంధన పొదుపునకు దిల్లీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రైవేట్ కంపెనీలు, సంస్థలు వారంలో రెండు రోజుల వర్క్-ఫ్రమ్-హోమ్ (ఔఖీఎ) విధానాన్ని అమలు చేయాలని, ఆఫీస్ సమయాల్లో మార్పులు చేయాలని, ఉద్యోగులు కార్ పూలింగ్ పద్ధతిని అవలంబించాలని సూచించింది. ఇందుకు సంబంధించి దిల్లీ కార్మికశాఖ ఆదివారం అడ్వైజరీ జారీచేసింది.దేశ రాజధానిలో రోజువారీగా అధిక మొత్తంలో ఇంధన వినియోగానికి ఆఫీస్‌లకు రాకపోకలు సాగించడమే కారణమని దిల్లీ ప్రభుత్వం భావిస్తోంది. ఒకవేళ ఇంటి నుంచే పని చేసుకునే వెసులుబాటు కల్పించడం వల్ల ఇంధన వినియోగాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని తాజా అడ్వైజరీలో పేర్కొంది. ఉద్యోగులు ప్రజా రవాణా వ్యవస్థలను, కార్ పూలింగ్ పద్ధతులను వినియోగించాలని సూచించింది. ఆన్‌లైన్‌లో సమావేశాలు నిర్వహించుకోవడం ద్వారా ప్రయాణ ఖర్చులు తగ్గించుకోవచ్చని సూచించింది.
ఆసుపత్రులతోపాటు ఇతర వైద్య, ఆరోగ్య సంస్థలు, విద్యుత్, నీరు, పారిశుద్ధ్యం, మున్సిపల్ తదితర సర్వీసులు ఈ అడ్వైజరీ పరిధిలో లేవని దిల్లీ కార్మికశాఖ తెలిపింది. మరోవైపు, 'మేరా భారత్, మేరా యోగ్‌దాన్' పేరుతో ఇటీవల ఓ కార్యక్రమాన్ని ప్రారంభించిన దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా.. ప్రైవేటు రంగం కూడా ఈ పొదుపు చర్యలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ఇంధన పొదుపు ప్రాముఖ్యతపై ఉద్యోగులకు అవగాహన కల్పించాలని యాజమాన్యాలను కోరారు.

## జూన్ 12 నుంచి వితంతువులకు కొత్త పింఛన్లు: మంత్రి అచ్చెన్నాయుడు

మొదటిపేజీ తరువాయి

త్వరలోనే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం లబ్ధిదారులకు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వ వైఫల్యం కారణంగానే రెవెన్యూ సమస్యలు ఉత్పన్నమయ్యాయని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# విద్యాభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ







**- ప్రభుత్వ స్కూళ్లలో మెరుగైన వసతులు**
**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమం**
**- ఉత్తమ ప్రతిభ చూపిన మొత్తం 11 మంది విద్యార్థులకు రూ. లక్ష నగదు ప్రోత్సాహకం, సర్టిఫికెట్లు అందజేత**
**- తక్కువ సెలవులు తీసుకున్న టీచర్లకు సన్మానం**
**- ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు**

రాజన్న సిరిసిల్ల, మే -17 ప్రజా దివాన్

విద్యాభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి ముందుకుసాగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు విద్యాశాఖ విజయోత్సవం ముగింపు సందర్భంగా జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలో ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.

పదో తరగతి, ఇంటర్లో ఉత్తమ ప్రతిభ చూపిన. వివిధ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో రాణించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు, సర్టిఫికెట్లు అందజేసి..అభినందించారు.పదో తరగతి, ఇంటర్ లో మొత్తం 11 మంది విద్యార్థులు మంచి మార్కులు సాధించగా, లక్ష రూపాయలు ప్రోత్సాహం కింద అందజేశారు.బడికి తక్కువ సెలవులు తీసుకుని హాజరు అయిన టీచర్లను సన్మానించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యకు రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. సమ్మర్ క్యాంపులు ప్రారంభించామని,100 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు. ఇటీవల సర్పంచులకు కూడా విద్యా ప్రాధాన్యం పై వివరించారు. విద్యార్థుల తల్లితండ్రుల నమ్మకాన్ని పెంపొందించేలా కార్పొరేట్ కు దీటుగా బోధన, వసతులు ప్రభుత్వం దృష్టి పెడుతుందని తెలిపారు.మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచామని గుర్తు చేశారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్ లో సన్మానిస్తున్నామని తెలిపారు. 10వేల టీచర్ పోస్టులు ప్రభుత్వం భర్తీ చేసిందని, బదిలీలు ప్రమోషన్లు కల్పిస్తుందని వెల్లడించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, స్కిల్ యూనివర్సిటీ, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు మంజూరు చేసి.విద్యాభివృద్ధి, ప్రత్యేక అంశాల్లో విద్యార్థులు, యువతకు శిక్షణ ఇస్తుందని తెలిపారు.తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు రానున్నాయని వివరించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆరుట్లలో డే స్కాలర్ విధానంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని, వందలాది మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. ఆయా స్కూళ్ళలో అడ్మిషన్లకు పోటీ పెరిగిందని గుర్తు చేశారు. ఆ స్కూళ్లో పిల్లలకు టిఫిన్, భోజనం, ఈవెనింగ్ స్నాక్స్ ఇస్తూ.. బస్సుల్లో తరలిస్తున్నారని తెలిపారు. మంచి వాతావరణంలో స్కూల్స్ ఉన్నాయని, డ్రాప్ ఔట్లు ఉండవని వివరించారు. బడ్జెట్లో విద్య కోసం 15 శాతం ఇస్తామని సీఎం ప్రకటించారని గుర్తు చేశారు.అన్ని వర్గాల ప్రయోజనమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు,సేవలు అందించామని తెలిపారు. పోలీస్,రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు. వివిధ అంశాలపై సర్పంచులు, వార్డు సభ్యులకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని సూచించారు. కోడి గుడ్లు, బాలామృతం,ఇక్రిశాట్ వారి సూచనల మేరకు రూపొందించిన స్నాక్స్,పాలు పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను చూస్తే గర్వంగా ఉందని పేర్కొన్నారు. అన్ని సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని.. ఉత్తమ ఫలితాలు సాధించినందుకు అభినందనలు తెలియజేశారు.ప్రతి విద్యార్థి తాము ఎక్కడి నుంచి వచ్చినా పూర్తి స్థాయిలో తమ సామర్థ్యం వినియోగించుకున్న వారు మంచి స్థానాలకు ఎదుగుతారని తెలిపారు. ఏదైనా ఒక రంగంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థుల వివరాలతో ఫ్లెక్సీలు రూపొందించి .. విద్యా సంస్థల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ విద్యాలయాల్లో ఎంతో ప్రతిభ ఉన్న టీచర్లు, మంచి వసతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. విద్యా శాఖ వారోత్సవాల సందర్భంగా జిల్లాలో సైన్స్ ల్యాబ్ లు, అదనపు తరగతులు, ఇంకుడు గుంతలు ప్రారంభించామని, విద్యార్థులకు రెమెడీయల్ తరగతులు నిర్వహించామని, గ్రంథాలయ దినోత్సవం, సమ్మర్ క్యాంపులు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఉపయోగపడ్డాయని,పిల్లలు ఎన్నో అంశాల్లో తమ ప్రతిభ చూపారని తెలిపారు. విద్యార్థులు దిన పత్రికలు, పుస్తకాలు చదవాలని సూచించారు.దీంతో విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన వస్తుందని వివరించారు. ఈ అలవాటు భవిష్యత్తు జీవితంలో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.టైం టేబుల్ ప్రకారం ప్రతి పాఠ్యాంశం చదవాలని సూచించారు. సిలబస్ పూర్తి చేసి.పరీక్షలకు ముందు మరోసారి చదవాలని పేర్కొన్నారు. గత ప్రశ్న పత్రాలకు జవాబులు రాయాలి.చదవాలని సూచించారు. పిల్లలను తల్లితండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, వివిధ మండలాల ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని బిజెపి డిమాండ్

ముస్తాబాద్/మే 17 ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో గల ఏ ఎమ్ ఆర్ గార్డెన్ లో ముస్తాబాద్ మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యం లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు చేయకుండా జాప్యం చేస్తున్నందున రైతుల పక్షాన మండు వేసవిలో రైతులు కళ్లల(ఐకేపీ )వద్దే పడిగాపులు కాస్తున్నారన్నారు, వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన లో భాగంగా వడ్లు కొనుగోలు వేగవంతం చేయకుండా నత్త నడక నడుస్తుంటే దిన దినం రైతులు ఆందోళన చెందుతుంటే ధాన్యం కొనకుండా కళ్లల వద్ద ఫోటోలకు పోజులు ఇవ్వకుండా వడ్ల కొనుగోలు ఎప్పుడూ పూర్తి చేస్తారు అని వారు ప్రశ్నించారు ఇప్పటివరకు వర్షాలు ఎన్ని సార్లు పడ్డ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని ఒకవైపు 42.5 కిలోల ధాన్యాన్ని కంట పెట్టడం క్వింటాలుకు 5 కిలోల వడ్లు రైతులను దోపిడి చేయడం ఏమిటని అన్నారు.రైతుల విషయం లో అప్పుడు తెరాస చేసిందే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఎద్దేవ చేశారు. ఇగ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ పెట్రోల్ ధర 3 రూపాయలు పెంచిందని కేంద్ర ప్రభుత్వన్నీ నిందించడం సరికాదన్నారు. మీ ప్రభుత్వం అధికారం లో ఉన్నపుడు కేంద్రం పెంచక పోయిన తెరాస ప్రభుత్వం ఎన్ని సార్లు పెంచింది లెక్కలు తీయమంటారా అని ప్రశ్నించారు. ఒక వైపు ప్రపంచ దేశాల్లో సంక్షోభం వాటిల్లిందని పశ్చిమ ఆసియ లో యుద్ధం వలన ఎగుమతులు నిలిచిపోయాయని ఇటు ఇంధన ఎగుమతులు పెరిగితే డాలర్ రేటు పెరిగి రూపాయి విలువ తగ్గుతుందని ప్రధాని మోదీ ముందు చూపుతో ఇంధన వాడకలు తగ్గించి , విదేశీ వస్తువుల వాడకం తగ్గించి,స్వదేశీ వస్తువులు కొనుగోలు చేసి భారత్ కు ఆర్థిక సంక్షోభం రాకుండా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కానీ ఈ బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఇవేమీ పట్టింపు లేకుండా, ఈ దేశం లో ప్రజా సమస్యలు లేనట్టు ఎవరికి కొడుకు ఏం చేస్తున్నాడో అనే విషయాల పై దృష్టి పెట్టడం విడ్డూరంగా ఉందని



అన్నారు,వెంటనే ఐకేపీ కేంద్రం లో నిలిచి ఉన్న ధాన్యాన్ని రెండు మూడు రోజుల్లో కొనుగోలు వేగవంతం చెయ్యకపోతే భారతీయ జనతా పార్టీ తరపున పెద్ద ఎత్తున రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి,ఉపాధ్యక్షులు తిరుపతి, మీసా స్వామి,శక్తి కేంద్ర ఇంచార్జి లు మహేష్, స్వామి,వేణుగోపాల్, దిటి సత్తయ్య, చిగురు వెంకన్న, ఉపసర్పంచ్ నక్కల రాజు, ఎల్లం, పున్నం అనిల్, భాను తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల హామీల అమలుకు కమిటీ వేయటం అభినందనీయం.

ప్రజా దివాస్



తెలంగాణ ఉద్యమకారులకు 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు(6) గ్యారెంటీలలో భాగంగా ఉన్న ఉద్యమకారుల కు ఇచ్చిన హామీ లు (1)250 గజాల ఇంటి స్థలం, ( 2) 25 వేల పెన్షన్ (3) బస్ పాస్, (4) గుర్తింపు కార్డు, ఇంటి నిర్మాణానికి పది లక్షల సహాయం. సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు 20 శాతం రిజర్వేషన్ , హామీలను నెరవేర్చుటకు కె.కేశవరావు అధ్యక్షతన కమిటీ వేయడం అభినందనీయమని ,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేర్యాల మండల అధ్యక్షుడు అంబటి అంజయ్య గౌడ్ , ఫోరం ప్రధాన కార్యదర్శి అందేఅశోక్ లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు మండల ఉపాధ్యక్షులు జహరుద్దీన్, మనోజ్ భాస్కర్ ,1969 ఉద్యమకారులు అంబటి నరసయ్య చంద్రయ్య , ఉపేందర్ రావు ,తదితరులు పాల్గొన్నారు.

# సి బి సి ముగింపు కార్యక్రమం విజయవంతం.

ప్రజా దివాస్



చేర్యాల పట్టణంలో పెద్దమ్మ గడ్డ బేతేలు ప్రార్ధన మందిరంలో పాస్టర్ ఎర్రగుంట ప్రభాకర్ దీన ఆధ్వర్యంలో సి బి సి కార్యక్రమం ఘనముగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిబిసి ఆర్గనైజర్ కర్రోల నవజీవన్ హాజరు కావడం జరిగినది. ఈ సందర్భంగా కర్రోల నవజీవన్ మాట్లాడుతూ చిన్న మొక్కలను మహా వృక్షాలుగా తీర్చిదిద్దాలని, అదేవిధంగా తల్లిదండ్రులకు లోబడాలని, పెద్దలను గౌరవించాలని, చదువుల యందు శ్రద్ధ ఉండాలని, చిన్నపిల్లలను నడిపించడంలో ముఖ్యపాత్ర వహిస్తున్నారని ఆయన కొనియాడారు. చిన్నపిల్లలకు ఎర్రగుంట దిన, ఎర్రగుంట స్టెప్పి, ఎర్రగుంట దినాకర్ ,వట్టి ప్రేమ్ కుమార్ , చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగినది. సమావేశం అనంతరం భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు ప్రభుదాస్, అందే విజయ్, మరియు కర్రోల్ల విజయ్, వట్టి శ్రీనివాస్, సి బి సి టీచర్లు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో నిర్వహించే నిరసన కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలి రావాలని తోట ఆగయ్య పిలుపు

ముస్తాబాద్ /మే 17 ప్రజా దివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల నియోజకవర్గం పట్టణ నాయకులు మరియు మాజీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అందరూ తేదీ.18/05/2026 సోమవారం "రోజున ఉదయం 9.00 గంటలకు నిర్వహించే నిరసన కార్యక్రమం బండి సంజయ్ కొడుకు బండి భగీరథ్ ఫోక్సో కేసులో అమాయకపు మైనర్ బాలికను మోసం చేసిన తరుణంలో కొడుకును కాపాడేందుకు బండి సంజయ్ శత విధాల ప్రయత్నం చేస్తున్న బండి సంజయ్ తన మంత్రి పదవికి పార్లమెంట్ సభ్యుని పదవికి వెంటనే రాజీనామా చేయాలని , డిమాండ్ చేస్తూ బాధితురాలైన బాలిక కు న్యాయం చేయాలని కోరు తూ నిర్వహించే నిరసన కార్యక్రమానికి నియోజకవర్గంలోని కార్యకర్తలు వివిధ హోదాలో ఉన్న నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చిన భారత రాష్ట్ర సమితి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య

# ఘనంగా ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ కార్యక్రమం

**– ధర్మపురి పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలతో ఘన నివాళులు**

ప్రజా దివాస్

జగిత్యాల్ జిల్లా ధర్మపురి పట్టణ కేంద్రంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు అరికిల్ల సతీష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ కార్యక్రమన్ని ఘనంగా ఆదివారం నిర్వహించారు. అంబేద్కర్ భావజాలాన్ని ప్రజల్లో విస్తృతంగా చాటేందుకు ప్రతి ఆదివారం ఈ స్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దళిత సంఘాల రాష్ట్ర కార్యదర్శి అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు పారపెల్లి రాజమల్లయ్య పాల్గొని మాట్లాడుతూ సమాజంలో సమానత్వం సోదర భావం నెలకొల్పడం ద్వారా అంబేద్కర్ ఆశయాలను సహకారం చేయాలని కోరారు. యువత అంబేద్కర్ బాటలో నడిచి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రాగుల కాంతయ్య, మాజీ మండల అధ్యక్షులు ములుగురి రమేష్ , ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు చెందాలి శ్రీనివాస్ , నేతలని సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గం రవీందర్ , అంబేద్కర్ సంఘం ముఖ్య సలహాదారు బత్తిని నరేశ్ ,



అంబేద్కర్ సంఘం కార్యదర్శి అల్లూరి పవన్ కుమార్ , కౌన్సిలర్ జంజీరి కానీ సువర్ణ శ్రీనివాస్ ,అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు పారపెల్లి లక్ష్మణ్ ,కంబాల మల్లేశ సర్దా కార్తీక్ ,కొల్లూరి లింగన్న ,మహిళా అధ్యకురాలు గంగపోసవ్వ , తదితర అంబేద్కర్ వాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి : జిల్లా కలెక్టర్ అంకిత్


ప్రజా దివాస్




భద్రాద్రి కొత్తగూడెం:మే 18 సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ఉదయం 10:30 గంటలకు కలెక్టరేట్‌లో ప్రజావాణి ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను లిఖితపూర్వకంగా సమర్పించాలని సూచించారు. ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో కూడా ప్రజావాణి నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# పెట్రోల్ మోత.. సామాన్యుడికి భారమే..!

**– ఇంధన ధరల పెంపుపై కాంగ్రెస్ నేతల విమర్శలు**
**– టీ పీసీసీ ఓబీసీ విభాగం రాష్ట్ర నాయకుడు సుతారి లక్ష్మన్ బాబు, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంధేన వెంకటేష్**



ప్రజా దివాస్

నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం కేంద్ర ప్రభుత్వ ఓట్ల రాజకీయానికి నిదర్శనమని కాంగ్రెస్ నేతలు సుతారి లక్ష్మన్ బాబు, మంధేన వెంకటేష్ విమర్శించారు. ప్రజలు ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న సమయంలో ఇంధన ధరల పెంపు మరింత భారంగా మారిందన్నారు.కరోనా అనంతరం దేశంలో పేద, మధ్యతరగతి కుటుంబాల కొనుగోలు శక్తి తగ్గిపోయిందని, ఈ పరిస్థితుల్లో ఇంధన ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు అధికమై నిత్యావసర వస్తువుల ధరలు మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు. దీంతో సామాన్య ప్రజల జీవనం మరింత కష్టాల్లో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు తగ్గుతున్నా కేంద్ర ప్రభుత్వం మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలను వరుసగా పెంచుతోందని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి రాకముందు ఇంధన ధరలు నియంత్రణలో ఉండేవని, ప్రస్తుతం ప్రజలపై తీవ్ర భారం మోపుతున్నారని విమర్శించారు. పెరిగిన ఇంధన ధరలను వెంటనే తగ్గించి ప్రజలకు ఊరట కల్పించాలని, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఇలియాస్..

ప్రజా దివాస్



కామారెడ్డి పట్టణంలో నిర్వహించిన పలు శుభకార్యాలలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఇలియాస్ పాల్గొన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయంగా మమేకమవుతూ ప్రజల ఆనందాల్లో భాగస్వామ్యం అయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ పర్వేజ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మహమ్మద్ ఇలియాస్ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకుడు రవి పాటిల్ కుటుంబంలో నిర్వహించిన కుమార్తె, కుమారుని పుట్టుపంచల కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, డీసీసీ మాజీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, పీసీసీ జనరల్ సెక్రటరీ ఇంద్రకరణ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఐరేని సందీప్, మండల అధ్యక్షుడు అంకం కృష్ణారావు, నరేందర్ రెడ్డి, రాజా గౌడ్, నౌసిలాల్, భీమ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, కారంగుల అశోక్ రెడ్డి, పండ్ల రాజు, యాదవ రెడ్డి, షేరు, ఇప్ప శ్రీనివాస్, అంజద్, మాజీద్, కళ్లెం సత్యం, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాల ముగింపు సమావేశం

**– కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం**

ప్రజా దివాస్




వర్ధన్నపేట మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాల ముగింపు సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ పోచయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు మనిషికి విజ్ఞానాన్ని, వినయాన్ని, సంస్కారాన్ని నేర్పుతుంది. ఇది కేవలం పుస్తక జ్ఞానం మాత్రమే కాదు. సమాజంలో ఎలా మెలగాలో, ఎలాంటి పరిస్థితుల్లోనైనా సొంత కాళ్లపై ఎలా నిలబడాలో నేర్పే ఒక దిక్సూచి. కేవలం డిగ్రీలు సంపాదించడం మాత్రమే కాక, తోటి మనుషులతో సామరస్యంగా జీవించడం, సమస్యలను ఎదుర్కోవడం చదువు నేర్పుతుంది అని వారు కొనియాడారు. ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల యాజమాన్యం ఈగ మల్లేశంని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నీటి తీర్వ సంఘం మాజీ చైర్మన్ అన్నమనేని మోహన్ రావు, వర్ధన్నపేట ప్రభుత్వ వైద్య శాల ఆర్. ఎమ్. ఒ డా. భరత్ కుమార్, కరిమిల్ల సంపత్ రావు, సంపత్ యాదవ్, పెద్దూరి రాజ్ కుమార్, రాజు, చెన్న శ్రీదర్, శ్రీనివాస్, కళాశాల లెక్చరర్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ ఫార్మసీలకు వ్యతిరేకంగా ఈ నెల 20న మెడికల్ షాపుల బంద్..



ప్రజా దివాస్

ఆన్‌లైన్ మందుల అమ్మకాలను (ఈ -ఫార్మసిస్ ) పూర్తిగా వ్యతిరేకిస్తూ ఈ నెల 20వ తేదీన దేశవ్యాప్తంగా ఔషధ దుకాణాల (మెడికల్ షాపులు) బంద్‌కు పిలుపునిచ్చారు. అఖిల భారత కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ బంద్‌కు సంబంధించిన కరపత్రాలను శనివారం కామారెడ్డి పట్టణంలో సంఘ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, కోవిడ్–19 లాక్‌డౌన్ సమయంలో కేంద్ర ప్రభుత్వం ఆన్‌లైన్ ద్వారా ఔషధాల విక్రయాలకు ఇచ్చిన తాత్కాలిక అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ ఫార్మసీల వల్ల సాంప్రదాయ ఔషధ వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని, అలాగే నాణ్యత లేని మందులు సరఫరా అయ్యే ప్రమాదం ఉందనే ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ నెల 20న చేపట్టబోయే ఔషధ దుకాణాల బంద్‌ను వ్యాపారులు, ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు కేశవ్, తోట వంశీకృష్ణ, ప్రభాకర్, మారుతి, శ్రీనివాస్, లోకేష్, రాజు ఘనశ్యాం. శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి, ఇంటర్ టాపర్లకు ఘన సన్మానం

**– విద్యావిజయోత్సవంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**

ప్రజా దివాస్




హనుమకొండ (డిసిసిబి ఆడిటోరియం)2025-26 విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో మరియు క్రీడలలో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం (విద్యావిజయోత్సవం) నిర్వహించారు. హనుమకొండ కాళోజీ సెంటర్‌లోనివరంగల్ డీసీసీబీ ఆడిటోరియంలో జరిగిన ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా హనుమకొండ డిసిసి అధ్యక్షులు, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్యా శారదా దేవి ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రభుత్వం తరపున పూర్తి స్థాయి ప్రోత్సాహం, అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వేదికపై శాలువాలు, ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించిన ఉత్తమ అధ్యాపకులను, ఉపాధ్యాయులను కూడా ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, వివిధ కళాశాలల అధ్యాపకులు, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ పార్టీ విధానాలకు విరుద్ధంగా తనను ఎలా తొలగిస్తారంటూ యోగేష్ మంచివార్ ప్రశ్న.

ప్రజా దివాస్




కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్ష పదవి నుంచి తనను ఎలా తొలగిస్తారంటూ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు యోగేష్ మంచివార్ ప్రశ్నించారు. ఆదివారం బిచ్కుంద మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి తనపై దుష్ప్రచారం చేస్తూ, ఉపాధ్యక్ష పదవి నుంచి తొలగించినట్లు ప్రెస్‌మీట్‌లు నిర్వహించడం సరైన విధానం కాదని ఆయన విమర్శించారు. కొందరు యువజన కాంగ్రెస్ నాయకులు కావాలనే తన ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి కొందరు నాయకులతో కలిసి తనపై బురదజల్లే కార్యక్రమానికి తెరలేపారని, ఇది పార్టీ నియమాలకు విరుద్ధమని యోగేష్ మంచివార్ అన్నారు. తనను సస్పెండ్ చేసినట్లు ప్రచారం చేస్తున్న వారిపై ఇప్పటికే రాష్ట్ర కార్యవర్గానికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.తన ఫిర్యాదుపై రాష్ట్ర అధ్యక్షుడు స్పందించి, సంబంధిత అంశంపై వివరణ ఇవ్వాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. పార్టీ నియమాలను అతిక్రమించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.గత ఎనిమిదేళ్లుగా పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నానని, తన ఇమేజ్‌ను ఉద్దేశ్యపూర్వకంగా దెబ్బతీయాలని ప్రయత్నిస్తే సహించబోనని స్పష్టం చేశారు. తనపై దుష్ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకునే వరకు వెనక్కి తగ్గబోనని అన్నారు.

## హుజూరాబాద్ రూరల్ సీఐ శ్రీనివాస్‌కు బీసీ జేఏసీ ఘన సన్మానం

ప్రజా దివాస్




హుజూరాబాద్ రూరల్ సీఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వీరభత్తిని శ్రీనివాస్‌ను బీసీ జేఏసీ నాయకులు ఘనంగా సన్మానించారు. హుజూరాబాద్ పట్టణంలోని సీఐ కార్యాలయంలో బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షుడు సందేల వెంకన్న ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ.. గతంలో హుజూరాబాద్ టౌన్ సీఐగా పనిచేసి ప్రజల్లో మంచి పేరు సంపాదించిన శ్రీనివాస్ తిరిగి రూరల్ సీఐగా రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో చట్టాలు, నియమ నిబంధనల ప్రకారం సమన్యాయం పాటిస్తూ అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా విధులు నిర్వహించాలని కోరారు.అట్టడుగు వర్గాలు, నిరుపేదల పక్షాన నిలుస్తూ ప్రజల ఆదరణ పొందే ఆదర్శ పోలీస్ అధికారిగా ఎదగాలని ఆకాంక్షించారు. నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తూ రాష్ట్రంలోనే ఉత్తమ పోలీస్ అధికారిగా గుర్తింపు పొందాలని అభిలషించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వన్నాల శివాజీ, మాజీ సర్పంచులు తొగరు బిక్షపతి, బింగి కరుణాకర్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్, బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, మంద బిక్షపతి, కాసగొని కిరణ్ గౌడ్, పబ్బ తిరుపతి గౌడ్, పల్లె సతీష్ గౌడ్, తులసి లక్ష్మణమూర్తి, సురుకొంటి బాల్‌రెడ్డి, దొంత హరికిషన్, తాటిపాముల దేవేందర్, తునికి సమ్మయ్య, పంజాల వెంకటేశ్వర్లు, పోగు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామి ఆలయం నిర్మాణం కోసం 5016 ల విరాళం అందజేత

ప్రజా దివాస్




ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో ఉన్న పురాతన శివాలయం కాకతీయులనాటి కాలంలో నిర్మించిన అతి ప్రాచీనమైన శివాలయాన్ని పునర్ నిర్మాణానికి తన వంతు సహాయం గ్రామ వాస్తవ్యులు అంకతి సూరయ్య సరోజన దంపతులు వారి కుమారుడు కోడలు అంకతి రాజేష్ అనూష (ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ),దంపతులు 5016/- ఐదు వేల పదహార్లు ఇవ్వడం జరిగింది.వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామి వారి దీవెనలు ఉండాలని జీవితంలో ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుకుంటున్నారు.

# పట్టా భూముల్లో సింగరేణి ఎస్టేట్ అధికారిని పెత్తనం

**– ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పినా 'ఐ డోంట్ కేర్' అంటూ నేను చెప్పిందే ఫైనల్ ఆర్జీ-టూ అధికారిణి బెదిరింపులు"**

ప్రజా దివాస్

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం అల్లూరు గ్రామంలోని 84 సర్వే నంబరులో గల పట్టా భూమి విషయంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. భూమి యజమానులైన బైరి రాజేశం,తిరుపతి ఆరోపణల ప్రకారం, 2015 సంవత్సరంలో చట్టబద్ధంగా కొనుగోలు చేసిన తమ పట్టా భూమి కి సంబంధించిన జమాబంధీ, ఎల్ అర్ ఎస్, బిల్డింగు పర్మిషన్ కాపీలు, జాయింట్ సర్వే రిపోర్టు, అన్నీ ఉన్నా సింగరేణి ఎస్టేట్ అధికారిని అక్రమ జోక్యం చేసుకుంటున్నారని తెలిపారు.భూమికి రెండు వైపులా మాత్రమే ాఱఅస్త్రుతీవఅఱ జశీశ్రీశ్రీఅవతీఱవం జశీఎజ్ఞుఖఱఎ ాఱఎఞవస హద్దులు ఉన్నప్పటికీ, 84 సర్వే నంబరులో సింగరేణికి సంబంధించిన భూమి రెవెన్యూ శాఖ సర్వేయర్లు మరియు సింగరేణి సర్వేయర్లు కలిసి నిర్వహించిన జాయింట్ సర్వేలో సింగరేణి అధికారులు వారి హద్దులను జెండాలు పాతి నిర్ణయించుకున్నారు. ఎస్టేట్ అధికారిని ఆఫీసుకు వెళ్లి మేము నిర్మాణాలు జరుపుకోవాలని అని అడిగిన సందర్భంలో చేసుకోండి అని చెప్పడంతో మేము నిర్మాణం మొదలుపెట్టగానే మళ్లీ ఎవరైనా వచ్చి బెదిరిస్తే ఎలా మేడం అని అడిగాను నేను ఇక్కడ ఉన్నంతకాలం ఎవరూ రారు జిఎం గారికి నేను పూర్తి విషయం వివరించాను మీరు వెళ్లి నిర్మాణాలు చేసుకోండి అని చెప్పారు. నిర్మాణాలు మొదలుపెట్టగానే మళ్లీ స్వయంగా



ఎస్టేట్ అధికారిని వచ్చి నిర్మాణాలు ఆఫ్ చేయాలి ఈ సర్వే మాకు నచ్చలేదు మీరు కడితే నేను కూలగొట్టిస్తాను అని హెచ్చరించారు. అంతేకాకుండా ఇప్పుడు సర్వే ప్రకారం నిర్ణయించిన హద్దులు కాకుండా ఎస్టేట్ అధికారిని నేను చూపించినవే హద్దులే ఫైనల్ అంటూ తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ బెదిరింపులకు దిగుతున్నారు.దీనికి సంబంధించిన వీడియో ప్రూఫ్ కూడా ఉంది ఈ విషయమై సంబంధిత జి.ఎం గారిని కలిసి పూర్తి ఆధారాలు సమర్పించగా, మండల రెవెన్యూ సర్వేయర్ నిర్ణయించిన హద్దుల ప్రకారం వ్యవహరించాలని అధికారినికి సూచించారని తెలిపారు.అయితే సంబంధిత ఎస్టేట్ అధికారిని జాయింట్ సర్వేను అంగీకరించనంటూ "డోజర్‌తో కట్టడాలు కూల్చివేస్తాం" అంటూ బెదిరింపులకు దిగుతున్నారని భూయజమానులు ఆరోపించారు. జాయింట్ సర్వే కూడా సింగరేణి అధికారులు చేయించారు. ఆదివారం రోజున సుమారు పదిమంది సెక్యూరిటీ సిబ్బందితో మూడు బొలెరో వాహనాలలో పని స్థలానికి వచ్చి నిర్మాణ పనులను అడ్డుకోవడమే కాకుండా తీవ్ర హెచ్చరికలు జారీ చేశారని తెలిపారు.ఈ ఘటన వలన తమకు భారీ ఆర్థిక నష్టం మరియు మానసిక ఆందోళన కలుగుతోందని జనాల అందరి ముందు చాలా అవహేళనగా మాట్లాడడం తీవ్ర ఆవేదనకు గురి చేసిందని భూయజమానులు వ్యక్తం చేశారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్, రెవెన్యూ శాఖ మరియు పోలీస్ అధికారులకు ఫిర్యాదులు అందజేసి, తమ పట్టా భూమికి రక్షణ కల్పించి అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో కొందరు వైన్ షాపు యజమానులు మరియు సింగరేణి కాంట్రాక్టర్లు ఎస్టేట్ అధికారిని ని ప్రభావితం చేస్తున్నారని వారు ఆరోపించారు. ఇప్పుడు ఉన్న ఎస్టేట్ అధికారిని హయాంలో చాలా అక్రమ నిర్మాణాలు జరిగినాయని వాటిపైన విజిలెన్స్ విచారణ జరిపించాలని సింగరేణి అధికారులను కోరారు. ఎమ్మెల్యేలు మంత్రులు ఎవరు చెప్పినా ఐ డోంట్ కేర్ నేను చెప్పిందే ఫైనల్ ఎస్టేట్ అధికారిని నీ మొదట కలిసిన సందర్భంలో సామాన్యులమైన మేము పట్టా భూమి కొనుక్కొని నానా బాధలు అనుభవిస్తున్నామని పట్టా భూమికి ఎమ్మెల్యేల మంత్రులతో చెప్పిస్తే పని అవుతుందా మేడం అని అడిగాను ఎమ్మెల్యేలు మంత్రులు జోక్యం చేసుకుంటే మీది పట్టా భూమి అయినా అందులో మీకు ఒక ఇంచు కూడా వర్తించదు జాగ్రత్త అని హెచ్చరించారు. అందువలన మేము ఎవరినీ కలవకుండా రెండు సంవత్సరాలుగా ఈ మానసిక చిత్రహింసలు భరిస్తూ చివరికి ఆర్ జి టు జిఎం గారిని కలిసి తమ గూడు వివరించగా జాయింట్ సర్వే ప్రకారం చేసుకోమని చెప్పినా కూడా మరలా మా సమస్యను మొదటికే తీసుకువచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు

# అమీనాబాద్ మోడల్ కాలేజ్ విద్యార్థి గంధం హాసినికి వరంగల్ కలెక్టర్ చే సన్మానం.

**– ప్రశంసా పత్రం 10,000 నగదు ప్రోత్సాహక బహుమతి....**

ప్రజా దివాస్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా విద్యా వారోత్సవాలలో చివరి రోజు అయిన నేడు జిల్లా వ్యాప్తంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్లో మంచి ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులను జిల్లా కేంద్రంలో ఈరోజు సన్మానించడం జరిగినది అందులో భాగంగా మోడల్ జూనియర్ కాలేజీలో చదివిన జల్లి గ్రామానికి చెందిన గంధం వెంకన్న, రాధికల కుమార్తె గంధం హాసిని ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాలలో 971 మార్కులను సాధించడం జరిగింది ప్రభుత్వ కాలేజీలలో చదివి జిల్లా స్థాయిలో ఉత్తమ మార్కులను సాధించినందుకు గాను విద్యా వారోత్సవాల ముగింపు అయిన నేడు జిల్లా కేంద్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద చేతుల మీదుగా సన్మానాన్ని పొంది ప్రశంసా పత్రాన్ని అదేవిధంగా పదివేల రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతిని కూడా అందుకోవడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్ జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు గంధం హాసినిని మరియు వాళ్ళ అమ్మ గంధం రాధికని శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాన్ని మరియు 10,000 నగదు ప్రోత్సాహాన్ని




అందజేయడం జరిగింది.ఇంకా భవిష్యత్తులో ఉన్నతమైన స్థితికి చేరుకోవాలని పెద్దలందరూ గంధం హాసినిని ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అమీనాబాద్ మోడల్ కాలేజ్ ప్రిన్సిపల్ చిట్ట జ్యోతి మరియు ఉపాధ్యాయులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 111 మంది లబ్ధిదారులకు 28 లక్షల 20 రెండు వేల రూపాయల విలువ గల చెక్కుల పంపిణీ చేసిన

**– డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు**

ప్రజా దివాస్

వనపర్తి జిల్లా కేంద్రం లోని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆదివారం రోజు పట్టణంలోని వారి నివాసంలో 111 మంది లబ్ధిదారులకు 28 లక్షల 20 రెండు వేల రూపాయల విలువ గల చెక్కులను డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పంపిణీ చేశారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేసుకోలేని వారికి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్నామని అన్నారు.పేదల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతూ, వారి ఆరోగ్యానికి కొండంత ఆసరాగా నిలుస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్నామని అన్నారు.సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి,చిన్నారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్,వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీమాజీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్ , వనపర్తి జిల్లా మాజీ సోషల్ మీడియాకో కోఆర్డినేటర్ చంద్రశేఖర్,వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా,వనపర్తి మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల చంద్రశేఖర్,శ్రీ రంగాపురం మండల జై కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్,పెబ్బేర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్ నాయుడు, వనపర్తి మండల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన



కార్యదర్శి గట్టు మన్యం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దిలేటి శ్రీరంగాపురం సర్పంచ్, చిట్టిబాబు పెద్ద మునగల్చేడు సర్పంచ్,ఈశ్వర్ రెడ్డి,ఎంట్ల రవి, యుగంధర్ రెడ్డి,కొండన్న,బాల్ రాజు,సత్యం,బాలచందర్, రఘు,పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ గండం, సిలిండర్ల బుకింగ్..సరఫరా పై తాజా ఆంక్షలు..!!

ప్రజా దివాస్

వంట గ్యాస్ వినియోగదారులకు బిగ్ అలర్ట్. వంట గ్యాస్ సరఫరాకు గండం పొంచి ఉంది. పశ్చిమా సియాలో నెలకొన్ని ఉద్రిక్తతల ప్రభావం చమురు సరఫరా పై పడింది. దీంతో.. నాలుగు రోజులుగా వంట గ్యాస్ సిలిండర్ల కోసం బుకింగ్ ఒత్తిడి పెరుగుతోంది. దీంతో.. అనధికారికంగా ఆంక్షలను ఆయిల్ కంపెనీలు అమలు చేస్తున్నాయి. ఫలితంగా వినియోగదారుల్లో మరింత ఆందోళన పెరుగుతోంది. బుకింగ్ కోసం తాజాగా నిర్దేశించిన గడువు పూర్తియిన తరువాతనే రిజిస్టర్ చేసుకోవటం ఈ ఆందోళనకు కారణంగా నిలుస్తోంది.పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాలు భారతీయ వంటింట్లో మంట పుట్టిస్తున్నాయి. ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరగడంతో వంటగ్యాస్ (ఎల్‌పిజి) సరఫరాకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. ముడి చమురు నిల్వలు దాదాపు 8 వారాల వరకు ఉన్నప్పటికీ, సరఫరా పూర్తిగా నిలిచిపోతే ఇంధన రేషనింగ్ చేయాల్సిన గడ్డు పరిస్థితి తప్పదనే అంచనాలు మొదలు అయ్యాయి. ఫలితంగా డొమెస్టిక్ వంట గ్యాస్ వినియోగదారులు ముందుగానే గ్యాస్ రీఫిల్స్ కోసం పెద్ద ఎత్తున బుక్ చేసుకుంటున్నారు. గత నాలుగు రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో వంట గ్యాస్ బుకింగ్ కోసం వినియోగదారులు పెద్ద సంఖ్యలో బుక్ చేసుకుంటున్నారు. ఒత్తిడి పెరుగుతున్న వేళ ప్రధాన అయిల్ కంపెనీల డీలర్లు అనధికారికంగా సిలిండర్ బుకింగ్ పైన ఆంక్షలను అమలు చేస్తున్నారు. ఇందు కోసం డబుల్ సిలిండర్ ఉన్న వారికి 30 రోజులు.. సింగిల్ సిలిండర్ ఉన్న వారికి 21 రోజులు గడువుగా నిర్దేశించారు.సిలిండర్ల బుకింగ్ పై ఆంక్షలు చివరి సిలిండర్ అందుకున్న రోజు నుంచి 21 రోజుల తరువాత అయితేనే గ్యాస్ సిలిండర్ తిరిగి బుక్ చేసుకుంటామని చెబుతున్నారు. ఆయిల్ కంపెనీల నుంచి అధికారికంగా ఇప్పటి వరకు ఎలాంటి ఉత్తర్వులు రాకపోయినా... వినియోగదారుల నుంచి పెరుగుతున్న బుకింగ్ ఒత్తిడిని తగ్గించేందుకు ఈ ఆంక్షలను అమలు చేస్తున్నారు. యుద్ధ ప్రభావంతో రానున్న రోజుల్లో వంట గ్యాస్ కు కొరత ఏర్పడుతుందనే చర్చ పెద్ద ఎత్తున జరుగుతోంది. దీంతో.. గతం కంటే భిన్నంగా ఒకే సారి రెట్టింపు సంఖ్యలో వంట గ్యాస్ సిలిండర్ల కోసం బుకింగ్ లు జరుగుతున్నాయి. నిర్దేశిత గడువు మేరకే



బుకింగ్స్ జరిగే విధంగా ఆయిల్ కంపెనీలు వినియోగదారులు ఉపయోగించే పోర్టల్స్, యాప్ ల సాఫ్ట్ వేర్ లో మార్పులు చేసారు. దీంతో.. ఈ యుద్ధం మరింత కాలం కొనసాగితే వంట గ్యాస్ తో పాటుగా పెట్రోల్, డీజిల్ సరఫరాలోనూ సమస్యలు వస్తాయనే చర్చ సాగుతోంది.ఈ పరిస్థితుల ప్రభావంతో పోలీసుల బందోబస్తుతో సిలిండర్ల పంపిణీ లో పోలీసులు నానా అవస్థలు పడుతున్నారూ. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని కుమ్మరి కుంట్ల, వేములపల్లి గ్రామాల్లో ఆదివారం భారత్ గ్యాస్ సిలిండర్ల పంపిణీ నిర్వహణలో ఎస్సై రవికుమార్, అమ్మ దండ పెడతా అనే పరిస్థితికి చేరుకుంది. ముందు ముందు ఇంకేమి జరుగుతుందోనని అధికారులు వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.

# దీర్ఘకాలిక కీళ్ళ వాతం పై అవగాహన కార్యక్రమం





ప్రజా దివాస్

హన్మకొండ లోని అపెక్స్ సెంటర్ ఫర్ రుమాటలజీ హాస్పిటల్ లో , డాక్టర్ విఘ్నేష్(ఎండీ ,డి ఎం)రుమాటలాజిస్ట్ మరియు సోషల్ వర్కర్ నాగరాజు ఎమ్మెస్ డబ్ల్యూ ఆధ్వర్యంలో "లూపస్" వ్యాధి వచ్చిన వారికీ ఎదురయ్యే వివిధ రకాల సమస్యల నుండి రక్షించుకోవడం కోసం అవగాహనా కల్పించరు. లుపాస్ వ్యాధి పైనే కాకుండ అన్ని రకాల కీళ్ళవాతం మరియు కీళ్ళ వాతం వున్నవారికి ఎదురయ్యే ఇతర సమస్యలు రుమాటలజీ పై అపోహలు ఽనిజాలు, శరీరక వ్యాయామం,సూర్య రష్మీ నుండి రక్షణ,ఆకలి తగ్గడం,అజిర్ణం,జుట్టురాలడం, ఆహారల నియమాలను వివరించి చెప్పడం జరిగింది.డాక్టర్ విగ్నేష్ మాట్లాడుతు వ్యాధిని అదుపులో ఉంచుతూ ఆరోగ్యాంగా జీవించడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మీకు ఎదురయ్యే సమస్య ల పరిష్కారం కోసం ప్రోజెక్టర్ ద్వారా మీకు స్క్రీన్ పై చూపిస్తూ నేను మరియు స్టాఫ్ మీకు అర్థం అయ్యే విదంగా వివరించడం సంతోషంగా ఉందని ఇప్పుడే కాకుండా మీకెప్పుడు సమస్యలు ఎదురైనా సలహాల కోసం నేను సోషల్ వర్కర్, ఫిజియో తెరఫిస్ట్ అందుబాటులో ఉండి సలహాలు ఇచ్చి పరిష్కరిస్తమని చెప్పరు .కార్యక్రమం లో హాస్పిటల్ సిబ్బంది, యాజమాన్యం కార్తీక్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించి, పుట్టిన ప్రాంతానికి వన్నె తేవాలి

**– డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల**

ప్రజా దివాస్

కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ లో ప్రథమ స్థానం పొంది, బంగారు పతాకం సాధించి, జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించిన కొత్వాల దంపతులు విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపైన ఆసక్తి కనబరిచి రాణించాలని, తద్వారా పుట్టిన గడ్డకు వన్నె తేవాలని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావుఅన్నారు. ఈ నెల 9,10 తేదీల్లో రంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ టోర్నమెంట్ లో పాల్వంచ 2వ డివిజన్ ప్రశాంతి నగర్ కాలనీలో నివాసముంటున్న బొమ్మా రోజస, బొమ్మా తాన్వి



సోదరీమణులు వివిధ విభాగాల్లో ప్రథమ బహుమతులు పొంది, బంగారు పతాకం సాధించి, జాతీయ స్థాయికి ఎంపికైయ్యారు. వీరు తమ తల్లితండ్రులతో కలిసి పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహానికి వెళ్లి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా కొత్వాల, సతీమణి, 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు విజేతలను, వారి తల్లి తండ్రులను శాలువా, బొకేలతో సత్కరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సోదరీమణులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి, బంగారు పతకాలు సాధించి, జాతీయ స్థాయికి ఎంపిక కావడం పాల్వంచ ప్రాంతానికే గర్వకారణమన్నారు. చిన్నారుల తల్లితండ్రులు బొమ్మా స్రవంతి, బొమ్మా రామ్ కిరణ్, శిక్షణనిచ్చిన పాల్వంచ ఎక్స్ ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కోచ్ కొనే సూరిబాబు లను కొత్వాలఅభినందించారు. ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి, 327 యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మజీద్, సతీష్, మల్లేష్, నరేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా తొగరు పవన్ కుమార్ ఎన్నిక.

ప్రజా దివాస్



జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్) మహాసభ రాష్ట్ర ప్రథమ వార్షికోత్సవ సదస్సు వరంగల్ జిల్లా ఆదర్శ లా కాలేజీలో ఆదివారం నాడు జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా దుగ్గొండి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన తొగరు పవన్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# వరంగల్ డీఈవో కార్యాలయంలో మహిళా ఉద్యోగినికి వేధింపులు గురి చేస్తున్న వ్యక్తిపై వరంగల్ జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలి

**– అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర డిమాండ్...**

ప్రజా దివాస్

నర్సంపేట పట్టణంలోని తన కార్యాలయంలో ఈరోజు ఒక పత్రిక ప్రకటన ద్వారా మాట్లాడుతూ.. వరంగల్ జిల్లా డీఈవో కార్యాలయంలో ఒక మహిళ ఉద్యోగిని ఓ జూనియర్ అసిస్టెంట్ వేధింపులకు గురిచేస్తున్న వ్యక్తిపై వరంగల్ జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర డిమాండ్ చేశారు.ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళలకు వేధింపులకు గురి చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుని మహిళలకు రక్షణ కల్పించాలని ఇట్టి విషయం ఆ మహిళ ఉద్యోగి జిల్లా కలెక్టర్ దృష్టికి వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేసినట్టు సమాచారం గతంలో కూడా ఇదే విషయంపై డీఈఓ కు ఫిర్యాదు చేసినట్లు కూడా తెలుస్తుంది. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తుంది మహిళా ఉద్యోగినికి రక్షణ కల్పించి వేధింపులకు గురి చేస్తున్న జూనియర్ అసిస్టెంట్



పై కఠిన చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర ఆవేదన వ్యక్తం చేస్తూ మాట్లాడారు.

# ఎపిడబ్ల్యుజెఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు గా నందిగామ సీనియర్ జర్నలిస్టు ఆకుల వెంకట నారాయణ

ప్రజా దివాస్



నందిగామ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు గా ఆకుల వెంకట నారాయణ నియమితులయ్యారు ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం లో జరిగిన ఎపిడబ్ల్యుజెఎఫ్ ఎన్టీఆర్ జిల్లా మహాసభలలో ఎవి నారాయణ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు గా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి ఆంజనేయులు చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు ఎవి నారాయణ ఎపిడబ్ల్యుజెఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల జిల్లా లోని పలువురు పాత్రికేయులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఎవి నారాయణ జిల్లా మహాసభలలో మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా లో జర్నలిస్టు ల సమస్యలు ముఖ్యంగా ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాలని కోరారు నందిగామలో జర్నలిస్టు మిత్రులకు ఇల్ల స్థలాలు ఇవ్వాలని జర్నలిస్టు సమస్యలపై యూనియన్ నాయకులతో కలిసి పని చేయటం జరుగుతుందని తెలిపారు నందిగామలో జర్నలిస్టు లకు ఫెడరేషన్ అండగా వుంటుందని తెలిపారు ఎవి నారాయణ ఎపిడబ్ల్యుజెఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు గా నియమితులు కావటం పట్ల నందిగామ జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# అండర్ డ్రైనేజీ,పనులను ప్రారంభించిన ముదిమణిక్యం సర్పంచ్



ప్రజా దివాస్

ముదిమాణిక్యం గ్రామంలో లోపల హనుమాన్ మందిరం నుడి గొల్ల సంఘం వరకు అండర్ డ్రైనేజీ పనులను ముదిమాణిక్యం గ్రామ సర్పంచ్ పడమటి రమేష్ గారు ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధియే తమ లక్ష్యం అని అన్నారు గ్రామ అభివృద్ధి సంబందించిన విషయంలో ప్రతీ ఒకరు సహకరించాలి అని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, బానోత్ ఈశ్వర్, ప్రభాకర్ రెడ్డి, అశోక్ రెడ్డి, పుప్ర దుర్గయ్య,, ఇందూరి మోహన్, బర్రెల కృష్ణయ్య వార్డు మెంబెర్స్, సురేష్, మనోజ్, అఫ్రిన్ యాసీన్, పుప్ర సురేష్, ఎర్రగొల్ల మానస మహేష్, అకిగారి గీత శివకుమార్, బానోత్ రాజు, బర్రెల అనురాధ నగేష్, ఇద అనిల్, కలపల్లి సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి

**- చిన్నారెడ్డినీ సన్మానించిన నూతనకార్యనిర్వహణాధికారులు**

ప్రజా దివాస్



తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా నూతనంగా 190 కార్యనిర్వహణాధికారి (ఇఓ )పోస్టులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సందర్భంగా కేబినెట్ లో ఫైల్ ఆమోదం తెలిపే విషయంలో పూర్తి స్థాయిలో బాధ్యత తీసుకొని ఫైలు మంత్రి వర్గ ఆమోదం పొందే విధంగా కృషి చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డినీ కార్యనిర్వహణాధికారులు ఆదివారం చిన్నారెడ్డి వారి నివాసంలో చిన్నారెడ్డి కి పూల బొకే ఇచ్చి శాలువతో ఘనంగా సన్మానించారు. చిన్నా రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ప్రాచీన ఆలయాలకు తగిన నిర్వహణ అధికారులు లేక ఇబ్బంది పడుతున్న సందర్భంలో నూతన 190 పోస్టుల మంజూరీతో పరిపాలన గాడిలో పడే అవకాశం కలదు.అలాగే వేల కోట్ల ఆస్తులు కాపాడే అవకాశం కలదని అన్నారు. నూతనంగా ఎన్నికైనకార్యనిర్వహణాధికారులు బాధ్యతగా విధులు నిర్వహించి దేవాదాయ శాఖకు, రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు జనుంపల్లి జయపాల్ రెడ్డి,ప్రసాద్,శ్రీనివాస్ గౌడ్, యుగంధర్ రెడ్డి,టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీమాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్,వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా,వనపర్తి మండల్ ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్,ఎంట్ల రవి, సోషల్ మీడియా రాజు,తదితరులు పాల్గొన్నారు.


# నెల రోజులుగా వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతులు పడుతున్న బాధలు ప్రభుత్వానికి కనబడుట లేదా : వెల్గటూర్ మాజీ ఏఎంసీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ వర్మ

**- వడ్లు పండించడం ఒక వంతు అయితే పండించిన వడ్లను కొనుగోలు సెంటర్లో జోకడం ఒక వంతు**

**- వరి ధాన్యం జోకక కొనుగోలు సెంటర్లో రైతుల శవలను చూస్తారా ఏంటి? : అంటూ ప్రభుత్వాని కి కొచ్చన్ వేసి హెచ్చరించిన వెంకటేష్ వర్మ**

ప్రజా దివాస్

నెల రోజులుగా వరి ధాన్యం కొనుగోలు సెంటర్లలో వడ్లు జోకకా రైతులు పడుతున్న బాధలు ప్రభుత్వానికి తెలవదా? రైతులు వరి ధాన్యం పండించడం ఒక వంతు అయితే పండించిన వడ్లను కొనుగోలు సెంటర్ కి తరలించి జోకడం మరో వంతు రైతుల బాధలు వరి ధాన్యం జోకక రైతుల శవాలు ను చూస్తారా ఏంది? అంటూ ప్రభుత్వానికి కృశ్చన్ వేస్తూ హెచ్చరిస్తున్న జగిత్యాల జిల్లా వెలగటూరు మండలం ఏఎంసీ మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ వర్మ ఈ సందర్భంగా మండలంలోని ముత్తునూరు మొక్కట్రావుపేట్ వారి ధాన్యం కొనుగోలు సెంటర్ ను సందర్శించిన మాజీ ఏఎంసీ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పత్తిపాక వెంకటేష్ వర్మ అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇదేనా రైతుల పట్ల మీకున్న విధేయత నెలరోజుల నుండి సెంటర్లు ప్రారంభించి ఒక్క లారీ లోడు కూడా సెంటర్లో వరి ధాన్యము తూకం వేసి లారీలలో తరలించినది లేదని వడ్లు పండించటం ఒక వంతు పండించిన వడ్లు కొనుగోలు సెంటర్లో జోకటం ఒకవంతు ఇన్ని కష్టాలు పడుతున్న రైతుల గోసలు ప్రభుత్వానికి తెలవదా అని ప్రశ్నించారు నెలరోజులుగా వడ్ల సెంటర్లో రైతులు గోస మీకు కానుబడుతాలేదా ఒక క్వింటలుకు 8 కిలోలు కట్ చేయడం సెంటర్ వాళ్లకి మంత్రి లక్ష్మణ్కుమార్ చెప్పారా?లేద కలెక్టర్ సత్యప్రసాద్ చెప్పారా లేక ప్రభుత్వం పెద్దలు చెప్పారా అంటూ కృశ్చన్ వేసి రైతులకు సరియైన న్యాయం చేయకపోతే రైతుల శవలు వరి ధాన్యం సెంటర్లలో చూడవలసి వస్తుందని హెచ్చరించారు మంచిర్యాల్ జిల్లాలో రైతులు చనిపోయిన ఇప్పటి వరకు ప్రభుత్వం స్పందించలేదు కనిసం మీ మంత్రి లక్ష్మణ్ కుమార్ నియోజకవర్గంలో రైతుల అవస్థలు కనిపించడంలేదు మరి మీరు ప్రజలకు ఎలాంటి సేవలు అందిస్తారు...రైతేరాజు గాథ బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తే మరి మీరు చేస్తున్నదేమిటి అప్పటి ప్రభుత్వం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ రైస్ మిల్లర్ తో కుమ్మక్కు అన్నారుకదా ఇప్పుడు మీరు కుమ్మక్కు అయ్యారా అని ప్రజలు నిలదీస్తున్నారు.ఒక క్వింటాలుకు 8కిలోలు కట్ చేస్తున్నారు అలఫే ఎ గ్రేడ్ వడ్లు బి గ్రేడ్ గా చూపిస్తున్నారు డబ్బులు కట్ చేస్తున్నారు బ్యాగ్ లు ఇవ్వార్సం లేదు లారీలు రావటం లేదు వడ్లు రైస్మిల్ లో






దించుకుంటాలేరు మరి ఎలా వ్యవసాయం బంద్ చేయమంటారా ఇప్పటికైనా కండ్లు తెరచి రైతుల వడ్లు తీసుకోని తెలంగాణ రైతులను కాపాడండి.ఇప్పటి వరకు వడ్ల సెంటర్లో మీరు సందర్శించలేదు ఇప్పటికైనా స్పందించండి లచ్చనా.....ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు చల్లూరి రామచందర్ గౌడ్, జూపాక కుమార్, మూగల సత్యం, ముత్తునూరు మరియు ముఖట్రావుపేట రైతులు నాయకులు పాల్గొన్నారు.అనుమాల తిరుపతి, సంఘ శ్రీధర్, గొల్ల రవి, సంఘ తిరుపతి, అనుమాల తిరుపతి సున్నం సత్తయ్య, గవ్వల తిరుపతి, సంఘ శ్రీధర్ ఓరగంటి పోచమల్లు, గొల్ల రవి బోరే రాజమ్మ, యాగండ్ల మల్లేష్, మల్యాల అంజి, ఈదులాయి శంకరయ్య, కూస గంగాధర్, గరుడ రాజయ్య, కొట్టే భూమయ్య, జగడం సోమన్న, కొప్పుల బాపు, కూస మహేష్, అక్కల సతీష్, కొప్పుల విజయ్, కరిడే పెద్ద రాజయ్య, బుద్దే కలవ్వ, కూస గంగాధర్, కన్నం మునేషం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ మున్సిపాలిటీ 20 వార్డులను 32 వార్డులుగా పునర్విభజన

ప్రజా దివాస్



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఉత్తర్వులననుసరించి కమీషనర్ ఛ సంచాలకులు పురపాలక శాఖ వారి ఆదేశానుసారం ప్రస్తుతం ఉన్న 20 వార్డులను 32 వార్డులుగా పునర్విభజన చేపట్టి రూపొందించిన ముసాయిదా ప్రతులను పలు ప్రభుత్వ కార్యాలయములందు అనగా రెవెన్యూ డివిజనల్ కార్యాలయం తహశీల్దార్ వారి కార్యాలయం సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయం మండల పరిషత్ కార్యాలయశీ తపాలా కార్యాలయశీ ఉప ఖజానాధికారి కార్యాలయం మరియు పురపాలక సంఘ కార్యాలయం నందలి నోటీస్ బోర్డుల యందు ప్రదర్శించడమైనది మరియు సంబంధిత వార్డు పునర్విభజన ముసాయిదాపై ఏ విధమైన సూచనలు/ సూచనల ఉన్న యెడల ది 24-05-2026 సాయంత్రం 5.00 గంటల లోపు నందిగామ పురపాలక సంఘ కార్యాలయం నందు లిఖితపూర్వకంగా సమర్పించవలసిందిగా కమీషనర్ జి లోవరాజు ఒక ప్రకటనలో కోరారు

# రైతు మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలి..

**- కొనుగోలు ప్రక్రియ ఆలస్యం కావడ0 వలనే రైతు మృతి చెందాడు..**

**- మృతిచెందిన రైతు కుటుంబానికి 25 లక్షల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం అందించాలి...**

ప్రజా దివాస్

నెక్కొండ మండలం అలంకాని పేట గ్రామానికి చెందిన మక్కజొన్న మరియు వరి రైతు గాజుల పెద్ద వెంకటేశ్వర్లు మృతికి సంతాపం తెలియజేసిన, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ...నెలల తరబడి రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యంతో రాత్రి పగలు పడిగాపులు కాస్తున్నారు. 45 డిగ్రీల ఎండలో కాంటాల కోసం, బస్తాల కోసం ఎదురుచూస్తున్న రైతులు మనోవేదనకు గురిఅయ్యి మానసికంగా కృంగిపోతున్నారు. నెక్కొండ మండలం అలంకానిపేట గ్రామానికి చెందిన గాజుల పెద్ద వెంకటేశ్వర్లు గారు ఈరోజు కొనుగోలు కేంద్రం వద్ద గుండెపోటుతో మృతి చెందడం బాధాకరం.గాజుల పెద్ద వెంకటేశ్వర్లు రైతు వడ్ల కాంటా కోసం అలంకానిపేట కొనుగోలు కేంద్రం వద్ద రోజుల తరబడి ఎదురు చూసి అలిసిపోయి గుండెపోటుతో మృతి చెందడం జరిగింది.రైతు మృతికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించి వారి



కుటుంబానికి 25 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. కాపులకనపర్తి కొనుగోలు కేంద్రాశీ వద్ద మక్కాజొన్నాలు అమ్మడానికి మరియు అలంకానిపేట కొనుగోలు కేంద్రం వద్ద వడ్లు అమ్మడానికి నెలరోజులుగా తిరిగి అలిసిపోయిన వెంకటేశ్వర్లు , మానసిక వేదనతో మృతి చెందడం జరిగింది. ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యనే.కొనుగోలు ప్రక్రియ ఆలస్యం అవుతుందని ప్రతిపక్ష పార్టీలు, రైతులు ధర్నాలు రాస్తారోకోలు చేసినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదు.కాంగ్రెస్ ప్రభుత్వం అలసత్వం వల్లనే ఈరోజు రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద మృతి చెందే పరిస్థితి వచ్చింది.సాగు విస్తీర్ణం పంటల దిగుబడి పైన ఏమాత్రం అవగాహన లేని ప్రభుత్వం, అధికారులు కొనుగోలు కేంద్రాలను పెంచకుండా రైతులను కష్టాలపాలు చేస్తూ అరిగోస పెడుతున్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న చిల్లర దందాలు, అవినీతి అక్రమాల వలన కొనుగోలు ప్రక్రియ ఆలస్యం అవుతున్నది.ధాన్యం తరలింపు, గోదాముల నిలువ పైన అవగాహన లేని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నవి దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలి.వర్షాలు పడుతున్న ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదు. ఇప్పటికి కూడా కొనుగోలు కేంద్రాలను పెంచకపోవడం దురదృష్టకరం రెండు నెలలుగా మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయలేక పోయింది ప్రభుత్వం,వడ్లను కొనుగోలు కేంద్రాలకు తెస్తున్న రైతులు అకాల వర్షాలు పడడంతో మానసిక వేదనకు గురి అవుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వలన రైతులు విత్తనాలను మొదలుకొని కరెంటు, ఎరువులు,సాగునీరు, పంట కొనుగోలు ఇలా అన్ని దశలలోను అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా అలసత్వం వేడి కొనుగోలు కేంద్రాలను పెంచి తక్షణమే రైతుల ధాన్యాన్ని తరలించాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమానికి ఆహ్వానం..

ప్రజా దివాస్

నేడు అనగా 18-05-2026 సోమవారం ఉదయం 9.00 గంటలకు యాడారం రైతు వేదికలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమానికి హాజరుకానున్న శాస్త్రవేత్తలు గ్రామ రైతులకు వానాకాలం పంటల సాగులో పాటించాల్సిన మెళకువలు, నేల పరిరక్షణ, అంతర పంటల సాగు తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నారు.కావున సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ మరియు సొసైటీ డైరెక్టర్లు, రైతు సోదరులు, పత్రికా మిత్రులు రేపు ఉదయం 9.00 గంటలకు యాడారం రైతు వేదిక వద్దకు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా నిర్వాహకులు కోరుతున్నారు.

# విద్యా విజయోత్సవంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతులు..

ప్రజా దివాస్

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల చివరి రోజున ఆదివారం "విద్యా విజయోత్సవం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టెన్త్, ఇంటర్మీడియట్ క్రీడల్లో ప్రతిభ కనబర్చిన మొత్తం 10 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చందర్ విద్యార్థులకు అవార్డులు అందజేసి సన్మానించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు.






# అతిథిగా జాక్వెలిన్ మెరుపులు?

వైవిధ్యమైన పాత్రలతో ప్రయాణం చేసే కథా నాయిక యామీ గౌతమ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'నయీ నవేలి'. బాలాజీ మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోన్న ఈ సినిమాలో అందాల తార జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ప్రత్యేక పాత్రలో కనువిందు చేయనున్నట్లు సమాచారం. "జాక్వెలిన్ ఇందులో అతిథిగా కనిపించినా.. ఆమె పాత్ర కథాంశానికి కీలకంగా ఉండనుంది. ప్రస్తుతం ఈ విషయాన్ని చిత్రబృందం గోప్యంగా ఉంచుతున్నప్పటికీ.. ఇప్పటికే తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణను పూర్తి చేసిందామె. ఇంతక ముందు జాక్వెలిన్, యామి.. 'భూత్ పోలీస్' చిత్రంలో కలిసి నటించారు" అని బాలీవుడ్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. జానపద కథల నుంచి ప్రేరణ పొందిన హారర్ కామెడీగా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఆనంద్ ఎల్.రాయ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మరి ప్రత్యేక పాటలతో అలరించే జాక్వెలిన్.. ఈసారి అతిథిగా ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# పెద్ది ట్రైలర్..జస్ట్ వావ్ అంటూ చిరు లీక్స్

## ముందే ట్రైలర్ చూసి ..బృందాన్ని ప్రశంసించిన చిరంజీవి





గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'పై అభిమానుల్లో భారీగా అంచనాలు ఉన్నాయి. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం మే 18న విడుదల కాబోతున్న ట్రైలర్‌ను మెగాస్టార్ చిరంజీవి ముందే వీక్షించారు. ట్రైలర్ చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, చిత్ర యూనిట్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ట్రైలర్ గురించి చిరంజీవి ట్వీట్ చేస్తూ.. ఇప్పుడే పెద్ది ట్రైలర్ చూశాను, జస్ట్ వావ్ అంతే! 3 నిమిషాల పాటు సాగిన ఈ ట్రైలర్ ప్యూర్ పవర్ ప్యాక్డ్‌గా ఉంది. చరణ్, బుచ్చిబాబు, రెహమాన్.. ఇలా ఒక్కొక్కరు తమ బెస్ట్ అవుట్‌పుట్ ఇచ్చారు. అందరూ కలిసి బాక్సాఫీస్‌ను రఫ్ఫాడించేశారు. ఈ సినిమా గురించి మనం ఎంత ఊహించుకున్నా, ఈ ట్రైలర్ దాన్ని మించి ఉంటుంది. ఇందులో ఎమోషన్, ఎలివేషన్, మ్యాడ్నెస్ అన్నీ నెక్స్ట్ లెవెల్‌లో ఉన్నాయి అని చిరు కొనియాడారు. ఎప్పటికప్పుడు తన సినిమాలకు లేదా చరణ్ సినిమాలకు సంబంధించిన ఆసక్తికర విషయాలను లీక్ చేస్తూ అభిమానులను అలరించే చిరంజీవి, ఈసారి కూడా తన అలవాటును రిపీట్ చేశారు. 'చాలా రోజులయ్యింది మీకు 'చిరు లీక్స్' ఇచ్చి' అంటూ సరదాగా వ్యాఖ్యానిస్తూ, పెద్ది ట్రైలర్‌లోని ఒక పవర్‌ఫుల్ డైలాగ్‌ను ఆయన లీక్ చేశారు. 'మీరందరూ నేను ఆడానని అనుకుంటున్నారు? నేను పోరాడాను సారు.. అంటూ ట్రైలర్‌లోని ఈ డైలాగ్ ఎంతో అద్భుతంగా ఉందంటూ మెగాస్టార్ ప్రశంసించారు. ఈ క్రమంలోనే దర్శకుడు బుచ్చిబాబుకు క్షమాపణలు చెబుతూ.. 'సారీ బుచ్చిబాబు.. ట్రైలర్ చూశాక కంట్రోల్ తప్పి లీక్ చేయాల్సి వచ్చింది' అంటూ చిరంజీవి చమత్కరించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ట్రైలర్ మే 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. మెగాస్టార్ స్వయంగా ఇచ్చిన ఈ రివ్యూతో మెగా అభిమానుల్లో, సినీ ప్రేక్షకుల్లో 'పెద్ది' ట్రైలర్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి.

# అనుపమ మరీచిక ట్రైలర్ విడుదల




టాలీవుడ్ యంగ్ హీరో విరాజ్ అశ్విన్, స్టార్ హీరోయిన్లు రెజీనా కాసాండ్రా, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'మరీచిక'. సతీష్ కాసెట్టి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా చిలకా ప్రోడక్షన్ బ్యానర్‌పై రాజీవ్ చిలకా, మేఘన చిలకా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సస్పెన్స్, లవ్ అండ్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా అధికారిక ట్రైలర్‌ను చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది. ఈ సినిమా ట్రైలర్ చూస్తుంటే.. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రానికి 'మ్యూజికల్ మాస్ట్రో' ఇళయరాజా సంగీతం అందించడం విశేషం. ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అద్భుతమైన కథాంశంతో వస్తున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా మే 29న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.



# క్రమశిక్షణ కలిగిన నటుడు విజయ్: మాళవిక

కోలీవుడ్ అగ్ర కథానాయకుడు, తమిళనాడు సీఎం విజయ్‌పై నటి మాళవిక మోహనన్ ప్రశంసలు కురిపించారు. విజయ్‌తో కలిసి మాస్టర్ సినిమాలో నటించిన ఆమె ఆయనతో తనకున్న స్నేహం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆ షూటింగ్‌లోనే విజయ్‌ను తొలిసారి కలిసినట్లు చెప్పారు. మాస్టర్' సినిమా మొదటిరోజు షూటింగ్‌లోనే చాలా కష్టమైన సీన్ చేయాల్సి వచ్చింది. నా డైలాగ్స్ మీదే దృష్టిపెట్టాను. ఆయన మాత్రం ఎలాంటి కష్టమైన సీన్‌లో నటించాల్సి వచ్చినా చాలా ప్రశాంతంగా ఉంటారు. ప్రతి విషయాన్ని గమనిస్తూ పూర్తిగా పని పైనే ఫోకస్ చేస్తారు. చాలా సరదాగా ఉంటారు. ఎప్పుడు అవసరం వచ్చినా ఫోన్ చేయగలిగే స్వేచ్ఛ ఇచ్చారు. అంత పెద్ద స్టార్ అయినప్పటికీ అలా అందుబాటులో ఉండడం చాలా గొప్ప విషయం అని చెప్పారు. విజయ్ క్రమశిక్షణ తనపై ప్రభావం చూపిందని ఆమె అన్నారు. 'మోహన్‌లాల్, రజనీకాంత్, విజయ్ లాంటి సీనియర్ నటుల సినిమాల్లో పనిచేయడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు. ఉదయం 7 గంటలకు కాల్‌షీట్ ఉంటే 6:55కే సెట్స్‌లో ఉంటారు. అలాంటి వారి వల్ల నిర్మాతలకు డబ్బు వృథా కాదు అని తెలిపారు. 'మాస్టర్' సినిమాలో విజయ్‌తో కలిసి డ్యాన్స్ చేసే అవకాశం రాలేదని సరదాగా ఇప్పటికీ ఆయనతో చెబుతుంటానని మాళవిక నవ్వుతూ చెప్పారు.

# కొన్ని చిత్రాలు నాకో పీడకల

నేటి కాలంలో నిజాన్ని మరీ ఎక్కువగా మాట్లాడితే సినిమా కూడా ఆగిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయని అంటోంది బాలీవుడ్ కథానాయిక సోనాక్షి సిన్హా. వైవిధ్యమైన కథలతో ఇటు వెండితెరపై.. మరోవైపు ఓటీటీ వేదికగానూ సత్తా చాటుతున్న నాయికీమె. త్వరలో ఈ భామ.. నటి జ్యోతికతో కలిసి 'సిస్టమ్' అనే లీగల్ డ్రామాతో అమెజాన్ ప్రైమ్ వేదికగా అలరించడానికి సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సోనాక్షి.. రాబోయే ఈ సినిమా, తన కెరీర్ ప్రారంభ రోజులు, పరిశ్రమ గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది.

"ఈ సినిమాలో నేను నేహా రాజ్‌వంశ్ అనే ప్రాసిక్యూటర్‌గా కనిపించనున్నా. తన విలువలు, సూత్రాల కోసం గట్టిగా నిలబడే మహిళ ఆమె. సరైనది సాధించడానికి పోరాడుతుంది. నేను ఇంతక ముందెప్పుడూ లాయర్ పాత్ర పోషించలేదు కాబట్టి.. ఇందులో న్యాయవాదిగా నటించడం ఆసక్తికరంగా అనిపించింది. ఒక నటిగా కోర్టు సన్నివేశాల్లో నేను లీనమైపోయాను. ఇందులో నటి జ్యోతికతో కలిసి నటించడం ఓ ప్రత్యేక అనుభవం. అలాంటి అద్భుతమైన నటితో కలిసి పనిచేయడం వల్ల నాలోని నైపుణ్యాల్ని మరింత మెరుగు పరుచుకోనే అవకాశం వచ్చింది".



### క్లిష్ట సమయాల్లో ఉన్నాం

"ప్రస్తుత కాలంలో ఒక కథను నిజాయతీగా చెప్పడం చాలా కష్టమైపోతుంది. క్రియేటర్స్‌గా మనం క్లిష్టమైన సమయాల్లో ఉన్నాం. గతంలో ఉన్నంత స్వేచ్ఛ ఇప్పుడు మాకు లేదు. నిజాన్ని మాట్లాడటం ఇప్పుడు కష్టంగా మారింది. సమాజంలోని యథార్థమైన నిజాలను తెరపైకి తీసుకురావాలంటే భయపడాల్సిన వాతావరణం ఉంది. ప్రస్తుత పరిస్థితుల వల్ల కథలను ఎంచుకునేటప్పుడు దర్శకనిర్మాతలు కూడా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. వివాదాలకు దూరంగా ఉండే ఇతివృత్తాల వైపే మొగ్గు చూపుతున్నారు. ఇప్పుడు రాబోయే 'సిస్టమ్' వ్యవస్థలోని లోసుగులను ప్రశ్నించేదే అయినా... ఇలాంటి కథలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒక సవాల్‌తో కూడుకున్న పని".

### తప్పు చేసినా ముందుకు సాగడమే

"కొన్ని ప్రాజెక్టులు నాకు పీడకలల్ని, పశ్చాత్తాపాన్ని మిగిల్చాయి. ఆ చిత్రం కథ, పాత్ర బాగుందని భావించి మీరు దానిలో భాగమవుతారు. కానీ ఆ తర్వాత అది వేరే విధంగా రూపుదిద్దుకుంటుంది. షూటింగ్ జరుగుతున్న సమయంలో పరిస్థితులు మారిపోతాయి. దాంతో మీరు తీవ్ర అసంతృప్తికి లోనవుతారు. 'అసలు నేను దీన్ని ఎందుకు ఒప్పుకున్నాన'ని మదన పడతారు. మీకు అక్కడ ఉండాలనిపించదు. నా విషయంలో కూడా ఇటువంటి సంఘటనలు చాలానే జరిగాయి. అయినా నేను ఏ సినిమానూ వదులుకోను. నేను చేయాల్సిన పని ఏదైనా దాన్ని బాగా చేసి ముందుకు సాగాలి. జీవితంలో ప్రతి ఒక్కరూ తప్పులు చేస్తారు. మనం కూడా అంతే.. ముందుకు సాగిపోవడమే".


### దీనికి సోషల్ మీడియా ఓ కారణం

"నేను చిత్రపరిశ్రమకు వచ్చి 15ఏళ్లకు పైగానే అవుతుంది. అప్పటి నుంచి నా ప్రయాణాన్ని వెనక్కి తిరిగి చూసుకుంటే.. నేను సినీరంగంలోకి అడుగుపెట్టినప్పటితో పోలిస్తే.. ఇప్పుడు పరిశ్రమ చాలా మారిపోయింది. అందుకు సోషల్ మీడియా పెరుగుదల కూడా ఒక కారణమే. అప్పట్లో సోషల్ మీడియా ఉన్నప్పటికీ.. దాని ప్రభావం అంతగా ఉండకపోయేది. అందుకే నేను కాస్త అనుకూలమైన సమయంలోనే చిత్రపరిశ్రమకు వచ్చానని అనిపిస్తోంది. అనుభవం నన్ను మెరుగైన నిర్ణయాలు తీసుకునేలా తీర్చిదిద్దడమే కాకుండా ఒక వ్యక్తిగా నాలో మార్పును కూడా తీసుకువచ్చింది. నేను పని మొదలు పెట్టినప్పుడు అక్షరాలా ఒక పసిపాపను. అప్పటితో పోలిస్తే.. ఇప్పుడు నేను పూర్తిగా భిన్నమైన వ్యక్తిని".

# అగ్రతారల మూవీకి త్రిష దూరం

## కమల్, రజనీ సినిమాను తిరస్కరించినట్లు వార్తలు

వరుస సినిమాలతో సందడి చేస్తున్నారు నటి త్రిష. ఇప్పుడు ఆమెకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అగ్ర కథానాయకులు కమల్ హసన్ - రజనీకాంత్ కలిసి నటిస్తోన్న చిత్రంలో ఆమెను ఎంపిక చేసినట్లు గతంలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం కోసం ఆమె భారీగా పారితోషికం తీసుకోనున్నట్లు కూడా ఎన్నో వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే, తమిళనాడు ఎన్నికల ఫలితాల అనంతరం త్రిష సినిమాల ఎంపికల్లోనూ ఎన్నో విషయాలు ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అందులోభాగంగానే ఈ సినిమా కోసం ఏకంగా రూ.12 కోట్లు ఆఫర్ చేసినప్పటికీ ఇందులో నటించేందుకు ఆమె సుముఖత చూపించడం లేదని ఆంగ్ల మీడియాలో కథనాలు వస్తున్నాయి. కమల్ హాసన్ - రజనీకాంత్ 46 ఏళ్ల తర్వాత కలిసి నటిస్తుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై అందరిలో ఆసక్తి నెలకొంది. వీరి స్థాయికి తగినట్లే అగ్రకథానాయికను ఎంపిక చేయాలని టీమ్ త్రిషను తీసుకోనుందని గతంలో వార్తలు వచ్చాయి. భారీ పారితోషికం ఆఫర్ చేసినప్పటికీ ఆమె దీన్ని రిజెక్ట్ చేయడం వెనక బలమైన కారణం ఉందని టాక్. ఈ సినిమాను ఉదయనిధి స్టాలిన్‌కు చెందిన రెడ్‌జెయింట్ నిర్మాణసంస్థ



తెరకెక్కించడంతో ఆమె తిరస్కరించినట్లు ఆంగ్ల మీడియా పేర్కొంది. అసలు త్రిష ఈ ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారా లేదా అనే దానిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇక తాజాగా 'వీరభద్రుడు'లో లాయర్ ప్రీతిగా మెప్పించారు త్రిష. ప్రస్తుతం చిరంజీవికి జోడీగా 'విశ్వంభర'లో నటిస్తున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్‌గా రూపొందుతోంది.